SIVA LEELA VILASAMU

BY

Kuchimanchi Timma Kavi.



V. RAMASWAMY SASTRULU & Sons,

292, Esplanade
323, Tondiarpet } MADRAS.

1921.

ఆంధ్రగ్రంథములు.

	ప్రతి 1-కి రూ.	అ.
గజేంద్రమోక్షము, సటీక, చక్కానికూర్పు ...	0	8
భోగినీదండకము, బమ్మెర పోతరాజప్రణీతము .	0	1
కుచేలోపాఖ్యానము, సటీక, (భాగవతము) ...	0	4
డిటో గట్టుప్రభువుకృతము ...	0	6
నీతిపద్యసంగ్రహము, సటిప్పణము ...	0	4
రుక్మిణీకల్యాణము, సటీక, చక్కానిప్రతి ...	0	8
అంబరీషోపాఖ్యానము, సటీక, (భాగవతము) ...	0	4
నలోపాఖ్యానము, సటీక, చిన్నసైజు ...	0	8
రూపలి, రాజపుత్ర స్త్రీ సాహసపుకథ, శ్రీ ఎమండ్ర నారాయణమూర్తిగారిది	0	6
విదురనీతి, సటీక, ఆంధ్రభారతములోనిది ...	0	6
చాటుపద్యమణిమంజరి, క్రొత్తకూర్పు ...	1	4
నలచరిత్ర, ద్విపద ...	0	14
తిలకుగారి సెక్యూరిటీకేసు ఉపన్యాసములు ...	0	14
మదనమోహన మాలవ్యగారి జీవితము పంజాబుఅల్లరి ...	0	8
యజుర్వేదకథాసంగ్రహము ...	0	8
ఆంధ్రవచనభాగవతము, ద్వాదశస్కంధములు, శ్రీశతఘంటము, వేంకటరంగశాస్త్రికృతము ...	6	8
డిటో 3 వాల్యములు ,, ...	7	0
[illegible]విజయము ...	1	12
...	1	12
...	0	12
[illegible]కృతము ...	0	10
...	4	0
.	0	8
...	0	10
[illegible]స్త్రికృతము ...	1	4
[illegible]రామశాస్త్రికృతము ...	1	8
...	0	14
...	0	12
[illegible]స్త్రికృతము ...	1	8
...	0	2
...	0	2
...	0	2
[illegible]తిములో ...	0	2

ఆంధ్రగ్రంథములు.

	ప్రతి 1.కి	రూ.	అ.
గజేంద్రమోక్షము, సటీక, చక్కనికూర్పు	...	0	8
భోగినీదండకము, బమ్మెర పోతరాజప్రణీతము	...	0	1
కుచేలోపాఖ్యానము, సటీక, (భాగవతము)	...	0	4
డిటో గట్టుప్రభువుకృతము	...	0	6
నీతిపద్యసంగ్రహము, సటిప్పణము	...	0	4
రుక్మిణీకల్యాణము, సటీక, చక్కనిప్రతి	...	0	8
అంబరీషోపాఖ్యానము, సటీక, (భాగవతము)	...	0	4
నలోపాఖ్యానము, సటీక, చిన్నసైజు	...	0	8
రూపలి, రాజపుత్ర,స్త్రీ,సాహసపుకథ, శ్రీ ఎ:మంద్ర నారాయణమూర్తిగారిది		0	5
విదురనీతి, సటీక, ఆంధ్రభారతములోనిది	...	0	5
చాటుపద్యమణిమంజరి, క్రొత్తకూర్పు	...	1	4
నలచరిత్ర, ద్విపద	...	0	14
తిలకుగారి సెక్యూరిటీకేసు ఉపన్యాసములు	...	0	14
... పంజాబుఅల్లరి	...	0	5
	...	0	5
...థములు,			
...శటకొంగశాస్త్రికృతము	...	6	8
"	...	7	0
	...	1	12
	...	1	12
	...	0	12
...శర్మకృతము	...	0	10
	...	4	0
	.	0	8
	...	0	10
...స్త్రికృతము	...	1	4
...రామశాస్త్రికృతము	...	1	8
	...	0	14
	...	0	12
...స్త్రికృతము	...	1	8
	...	0	2
	...	0	2
	...	0	2
...తిమతో	...	0	2

శివలీలావిలాసము.

కూచిమంచి తిమ్మకవికృతము.





చెన్నపురి:

వావిళ్ల. రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్‌వారిచే

ప్రకటితము.

1921

Printed by
V. RAMASWAMY SASTRULU & SONS
at the "VAVILLA" PRESS
MADRAS—1921.

శ్రీ ర స్తు.

శి వ లీ లా వి లా స ము.

―•―•―•―

ప్ర థ మా శ్వా స ము.

ఇష్టదేవతాప్రార్థనము.



నగజాఘనస్తనవిసృత్వరసంకుమదైణనాభిపం
కానిశవాసితస్ఫుటభుజాంతరుఁ డిందుసుధాపయస్సదృ
గ్భానుశిఖిత్రిపీఠపురకుక్కుటలింగమహాప్రభుం డశే
షానతభక్తపాలనపరాయణుఁ డీవుత మాకభీష్టముల్. 1

క. మగనిసగమేన నెలకొని, ముగురంబలరుందు నాదిమూలం బగుచున్
జగమేలుసర్వమంగళ, జగమే లిడుఁగాత మాకు సమ్యక్కరుణన్. 2

ఉ. శ్రీరమణీరమేశ్వరులఁ జిత్తమునం గదియించి భారతీ
సారసగర్భుల న్మిగుల సంస్తుతిఁ జేసి మతంగజాననున్
సారెకుఁ గొల్చి దండులురిసత్కులపావను లింగనార్యు నిం
పారఁ దలంచి మున్నిటిమహాకవుల న్భజియించి వేడుకన్. 3

కవివంశాభివర్ణనము.

సీ. కౌండిన్యగోత్రవిఖ్యాతుండఁ గూచిమంచ్యన్వయాంభోధినీహారకరుఁడ
గంగనమంత్రిశేఖరునకు నంగనామణి యగులచ్చమాంబకును సుతుఁడ
బహుకావ్యనిర్మాణబంధురప్రతిభుండఁ గుక్కుటేశ్వరకృపాపూరలబ్ధ
సత్కవితామహాసామ్రాజ్యభారధౌరేయుఁడ బుధజనప్రియచరితుఁడ

తే. దండులూరిలింగనారాధ్యదేశికేంద్ర, దత్తమాహేశ్వరాచార్యవృత్తిరతుఁడఁ
గందరాడఘనగ్రామమందిరుండఁ, దిమ్మకవిచంద్రుఁ డనుజగద్వినుతయశుఁడ. 4

సీ. ప్రౌఢి పై రుక్మిణీపరిణయంబును సింహశైలమాహాత్మ్యంబు నీలపెండ్లి
కథయును రాజశేఖరవిలాసంబును నచ్చతెనుంగురామాయణంబు

సారంగధరనరేశ్వరచరిత్రంబు సప్తార్ణవసంగమమాహాత్మ్యకంబు
రసికజనమనోభిరామంబు లక్షణసారసంగ్రహమును సర్వపురస
తే. మంచితక్షేత్రకథనంబు మఱియుఁ జెక్కు, కలితదండకసత్కృతుల్ ప్రథితిఁ గూర్చి
యుల్ల మలరారఁ బార్వతీవల్లభునకు, భక్తి నర్పణఁ జేసినభవ్యమతిని. 5
వ. ఇట్టినేను మదభీష్టదైవతం బైనకుక్కుటేశ్వర శ్రీమన్మహాదేవునకు నంకితంబుగా
మఱియు నొక్క ప్రబంధంబు రచింపం దొడంగి. 6

షష్ఠ్యంతములు.

క. సర్గాపసర్గఫలదుని, సర్గునకున్ భర్గునకుఁ బ్రశమితమహాంహో
వర్గునకు నారినుతస, న్మార్గునకు మనోజ్ఞసాను మద్దుర్గునకున్. 7
క. అంభోజాసనముదసం, స్తంభునకున్ శంభునకు నుదంచితకరుణా
రంభున కఖిలావనసం, రంభునకున్ ముదితమానిరాడ్డింభునకున్. 8
క. సర్వసుపర్వకదంబక, పూర్వునకున్ శర్వునకును భుజబలలీలా
ఖర్వునకు శమితయమరా, డ్గర్వునకు మహోక్షరాజగంధర్వునకున్. 9
క. బాణాదిభక్తజనసం, త్రాణునకున్ స్థాణునకు నుదంచదుదన్వ
త్తూణునకు సరసిజేక్షణ, బాణునకున్ సత్యవాక్యపరిమాణునకున్. 10
క. సామజదానవదర్పవి, రామునకున్ సోమునకును రజతమహీభృ
ద్ధామునకుఁ గోటిదినకర, ధామునకు మహోగ్రసమరతలభీమునకున్. 11
క. పురదైతేయస్మరసం, హరునకు హరునకు నిరంతరాత్యంతదయా
పరునకుఁ బీఠాపురమం, దిరునకు శ్రీకుక్కుటేశదేవవరునకున్. 12
వ. సమర్పణంబుగా నారచియింపం బూనినశివలీలావిలాసం బనుశృంగారరసప్రబం
ధంబునకుం గథావిధానం బెట్టిదనిన. 13

కథాప్రారంభము.

గీ. హస్తిపురమున నొక్కనాఁ డర్జునుండు, భీష్ముఁ గన్గొని మ్రొక్కి సంప్రీతిఁ బలికెఁ
దాత నిన్నొక్కపుణ్యకథాప్రసంగ, మడుగఁ గోరెదఁ గృపతోడ నాన తిమ్ము.
క. ఏ వెలుఁగనిపుణ్యకథల్, త్రావలయమునందు లేవుగద యేవైనన్
భావింపఁగ నఖిలజగ, త్పావని యగుగంగమహిమఁ బ్రథితం జెపుమా. 15
ఆ. శివుఁడు గంగ నేల శిరమున నిడుకొనె, గంగ విష్ణుపాదకమలమున జ
నించు టెట్లు తార నిక్కంబుగా నిది, తేటపడఁగ నాకుఁ దెలుపవలయు. 16
వ. అదియునుం గాక. 17

గీ. గంగఁ గొందఱు జాలరికన్నె యనుచు, నెన్నుచుండుదు రమ్మాట యేర్పడంగ
వినఁ దలంచెద నమ్మహావేణి కీవు, కూర్మిపట్టివిగద యసద్గుణకలాప. 18

గీ. అనిన గాంగేయుఁ డప్పాండుతనయుఁ బలికె, వత్స నే మును నారదువలన విన్న
తెఱఁగు నీకిప్పు డెలమితో నెఱుఁగఁ జేతు, నింపు దైవార విను మని యిట్టులనియె.

ఆ. మొదలఁ గమలగర్భుఁ డుదకంబుల సృజించి, వీర్య మందులోన విడిచె నది స
హస్రకరనిభప్రభాంచిత మై హిర, ణ్యస్వరూప మైనయండ మయ్యె. 20

వ. ఆయ్యండంబునందుఁ జరాచరాత్మకం బైనసకలప్రపంచంబు సృజియించి వృద్ధిఁ
బొందింపుచుండె నంత. 21

గీ మూషకాసురుఁడనుసురద్వేషి యొకఁడు, దూఱియయ్యండమున కొకతూటు వొడిచె
నందువలన మహోదకం బద్భుతంబు, మీఱఁ బెనువెల్లి యై చొచ్చి పాఱుచుండె.

క. ఆవెల్లి జగము లన్నియు, వేవేగ న్ముంచి జంతువితతికి నెల్లన్
వావిరి నుపద్రవంబుం, గావింపుచు నున్న నీలకంఠుఁడు పేర్మిన్. 23

గీ. జగదుపద్రవశాంతికై తగిలి మున్ను, కాలకూటంబుఁ గంఠభాగమున నిడ్డ
చందమున నమ్మహాంబునిర్ఝరము నెలమిఁ, దనజటాజూటవీథి నందముగఁ దాల్చె.

గీ. అపుడు గంగ మహేశుజటాగ్రవీథిఁ, బట్టఁ జాలక యుప్పొంగి పైకిఁ బొరలి
ఘనతరంగిణి యై దూఱి కమలజాండ, వివరమునఁ బాఱె జగదుపద్రవము గాఁగ.

గీ. హరియు నయ్యెడ మూషకాసురు వధించి
తనపదాంగుష్ఠ మబ్బిలద్వారసరణి
నునిచి నీ రాఁచె నందునుండి యూఁట
యించు కాలోపలికిఁ బ్రవహింపుచుండె. 26

వ. ఆప్రవాహంబు సకలభువనంబులఁ బవిత్రంబుగాఁ గంగాభవాని యేకార్ణవం
బుగ జగంబు లన్నియు ముంచి లోజంతుకోటిజలచరంబులక్రియ మించి 27
చెలంగి పొంగి.

క. తనకెదు రెవ్వరు లే రని, మనుకొని గర్వాతిరేకమునఁ బలికినన
వ్వనితారత్నము గనుఁగొని, కినుక మదిం బెనఁగొనంగ గిరిశుఁడు పలికెన్. 28

గీ. ఆఁడుదానవు నీ విట్టు లబ్బురంపు, గర్వ మేటికి నాచేతఁ గమలసంభ
వాదులును మున్ను గర్వించి యడఁగి చనిరి, గర్వ మెంతటివారికిఁ గాదు సుమ్ము.

క. భూచక్రంబున కిప్పుడె, నే చని నీ వందు మర్త్యవిక్రయవృత్తిన్
బ్రాచుర్యంబుగ మనియెదు, నీచకులంబున జనించి నిలువుము చెలియా. 30

గీ. అనిన నలుకొంది గంగ యీయనఘచరిత, తప్పు సేసితి లోఁగి నీదయ దలిర్పఁ
గాచి రక్షించు మన్నదఁ గాఁక యుడఁగ, నిన్ను నెడఁబాసి క్షణమైన నిలువఁజాల.

క. కావునఁ శంకరుఁ డిట్లను, నీ వటువలెఁ గొన్నినాళ్లు నిలిచినపిదపన్
దేవత లెన్నఁగ నిన్నున్, దేవేరిగఁ బెండ్లియాడి తెచ్చెద మరలన్. 32

వ. అని పరమేశ్వరుం డానతిచ్చిన నట్లనె గంగాభవాని దాసదులక న్యాస్వరూపంబు ధరియించి భూలోకంబునకు వచ్చి పారావారతీరంబున మహేశ్వరుం గురించి తపం బాచరింపుచుండె నంత. 33

సీ. శంఖదేవుం డనుజాలరిగేస్తుండు తనబంధువుల దానుఁ దవిలి యొక్క
నాఁడు దా నేలునగరంబునందుండి జలధికి వేఁటాడఁ జని యొకరొండఁ
దపముసేయుచు నున్నతరళాయతేక్షణఁ జిన్నికన్నియఁ జూచి చేరఁబోయి
తల్లి నీ వెవ్వరిదానవు కుల మెద్ది తలిదండ్రు లెవ్వారు కులము పేరు
గీ. నద్దిరప మేలచేసెద విచట నిట్లు, సరసిజానన నాకు నీచంద మెల్లఁ
దెలియఁజెప్పు మటన్న నక్కలికిమిన్న, యింపు దళుకొత్త నతనికి నిట్టు లనియె.

గీ. తండ్రి విను మేను గంగను దక్షవారుఁడు
నన్ను నొకకారణమున దండంబులోన
నలిగి జాలరికన్నియ వై జనించు
మని శపించిన వచ్చి యి ట్లైతి జుమ్ము. 35

గీ. తల్లి యైనను విను మికఁ దండ్రి వైన, నీవె కా నింక నన్యుల నే నెఱుంగ
నెవ్విధంబున సాఁకెదొ హితముతోడ, ననినముద మంది యతఁ డిట్టు లనుచు బలికె.

గీ. అమ్మ నీ వేమిగోరిన నట్ల సేతుఁ, గలవు మాయింట సకలభాగ్యంబు లిపుడు
రమ్ము నాతోడ మాభవనమ్మునకును, జీవనప్రాయముగఁ జూతుఁ జెలియ నిన్ను. 37

క. రావమ్మ భువనపావని, రావే నాముద్దుబిడ్డ రావె లతాంగీ
రావే శుభఫలదాయిని, రావే జగదంబ యిపుడె రా నాతోడన్. 38

వ. అని యపుత్రకుండు గావునఁ బెన్నిధానంబు గన్నపేదచందంబున దైవంబు నాకిప్పు డిబ్బాలారత్నంబు నొసంగె నని పొంగి దానిం దోడ్కొని నిజగృహంబున కరిగి తనభార్య యగుచక్రమదేవి కప్పప నొసంగిన నవ్వధూరత్నంబు. 39

ఆ. పెరుఁగుఁ బాలు జున్నుఁ బెల్లంబు నెయ్యి కొబ్బరి యనంటిపండ్లు పనసపండ్లు
పిండివంట లిక్షుఖండంబు లోరెంబు, ప్రీతి యొసఁగ నొసఁగి పెనుచుచుండె. 40

వ. అట్లు పెనుచుచున్నయెడ. 41

ఉ. అంగదముద్రికావలయహారలలాటిక లెమ్మెనెమ్మెయి
న్రంగులు గుల్కఁ గ్రొందగటునాడెపుఁబావడసొంపు నింప మే

ల్పంగరుగిల్కుటందియలు ఘల్లన నంఘ్రుల ఘల్లుఘల్లనన్
గంగ యనుంగులం గలసి కౌతుకలీలలఁ గ్రీడసేయుచున్. 42

సీ. బొమ్మపెండ్లిండ్లు సొంపుగఁ జేసి గుజ్జనగూటియామెత లనుంగులకుఁ బెట్టు
బలితంపుటపరంజిపంజరంబుల నిడి చిలుకబోంట్లకు మేఁత లెలమి నొసఁగు
నాడెంపునెలతాలమేడలపై నిల్చి లీలమై తూఁగుటుయ్యాల నూఁగుఁ
బరువంపుసెత్తావివిరిబొండుమల్లెపూఁ జాదులనీరెత్తి ప్రోదిసేయు
గీ. బోటులను గూడి కిన్నెరమీటు నింపు, నాటుకొలుపుచు జిలిబిలిపాట పాడు
నాళి దైవారఁ జెంగల్వకేళికుళుల, నోలలాడుఁ జెలంగి యవ్వాలుగంటి. 43

వ. అట్లు గ్రీడింపుచు దినదినప్రవర్ధమాన యగుచున్నంత. 44

సీ. నిద్దంపుసోగపెన్నెరులు వేనలికంద నెదఁ జిన్నిచన్నులు కుదురుకొత్తెఁ
గనుదోయి నరసిగ్గుకలికిచూపు లెసంగె నూనూఁగునూఁగారు గాననయ్యెఁ
దావిమోవికిఁ గ్రొత్తతళుకుఁదాలు ఘటిల్లె జిలిబిలిపలుకుల మొలచె దీప్తి
నెమ్మొగంబున వింత నిగనిగజిగిపాల్పెఁ జిన్నారినగవులు చెంగలించె
గీ. నడలఁగడలేనియూరి పెంపుగడలుకొనియె, మెఱుఁగుచెక్కులతళతళల్ దుళుఁగలించెఁ
గటిభరం బించుకించుక ఘనతఁ దాల్చెఁ, జెలికి లేజవ్వనము మేన మొలచుటయును.

వ. అట్టి నవయౌవనారంభంబునఁ జీనిచీనాంబరానర్ఘమణివిభూషణసుగంధతాంబూ
లాదికంబులం దేజరిల్లుచుండె నంత. 46

సీ. సిరులకు మన్కియై చిరసుఖాకరమైన కైలాసశైలశృంగంబునందు
మహనీయతపనీయమయసముద్దీప్తనీలాశ్మకాంతమాణిక్యసౌధవీథి
నలువయును వెన్నుండు బలరిపుప్రముఖదిక్పతులును సనకాదియతివరులును
నందీశగుహగజాననభృంగిరిటవీరభద్రభైరవముఖప్రమథపతులుఁ
గీ. దవిలి కొలువంగ గిరిరాజతనయఁ గూడి, యనుపమానర్ఘరత్నసింహాసనమున
నక్కజంబగుఠీవిమై నొక్కనాఁడు, వాలిఁ గొలువుండె రాజశేఖరార్ధమౌళి. 47

వ. అయ్యవసరంబున. 48

సీ. మినువాకతెలినురు నినిచినకుండికఁ బసిఁడిచాయలఁ గేరుపల్లజడలు
వెన్నలనిగ్గును నెదచల్లునెమ్మేను చక్కనిస్ఫటికంపుజపసరంబు
గాలిసోఁకిన మ్రోయుకడిఁదికిన్నరవీణె యభినవమృదులకృష్ణాజినంబు
దట్టంపుగోపిచందనపుంద్రవల్లికల్ పసమించుకాషాయవసనములును
గీ. గలిగి భవభర్గ చంద్రశేఖర మహేశ, హర మహాదేవ సాంబ శంకర గిరీశ
యనుచు వేడుక నచ్చోటి కరుగుదెంచె, సారవిద్యావిదుం డైననారదుండు. 49

గీ. అట్లరుగుదెంచి దివిజసంయమివరుండు, భక్తి దైవార నమ్మహాప్రభునినగరు
సొచ్చి హెచ్చినవేడుక నచ్చుపడఁగఁ, గేలుగవమోడ్చి యద్దేవిప్రోల నిలిచి. 50

సీ. రాకేందుసితశాళరమ్యగాత్రమువాని రమణీయఫణిభూషణములవానిఁ
గందర్పశతకోటిసుందరాకృతివాని డమరుత్రిశూలఖడ్గములవాని
సదమలదరహాసరసాననమువాని భసితాంగరాగవిభ్రమమువాని
సింధురాజినసమంచితనిచోళమువానిఁ గరుణాకటాక్షవీక్షణమువానిఁ

గీ. త్రిభువనోద్భూతోరువైభవమువాని, ఘనతరానందహృదయపంకజమువాని
సకలలోకాధిపతి యైనసాంబశివునిఁ, గనియె మునిమౌళి కన్నులకఱవుదీఱ. 51

క. అటువలెఁ బొడఁగని కేల్గవ, నిటలస్థలిఁ జేర్చి సంజనితకౌతుకవి
స్ఫుటదంతరంగుఁ డై య, జ్జటికులవల్లభుఁడు వాక్యచాతురి మెఱయన్. 52

సీ. భసితాంగరాగాయ భక్తానురాగాయ ఫాలేక్షణాయ తుభ్యం నమోస్తు
భర్మాద్రిచాపాయ భద్రేంద్రవాహాయ భయవిదూరాయ తుభ్యం నమోస్తు
భండనోద్దండాయ భానుప్రతాపాయ భవ్యరూపాయ తుభ్యం నమోస్తు
భరతప్రవీణాయ భవనాయితనగాయ భద్రప్రదాయ తుభ్యం నమోస్తు

గీ. భావభవసంహరాయ తుభ్యం నమోస్తు, భవసరన్నావికాయ తుభ్యం నమోస్తు
భద్రచర్మాంబరాయ తుభ్యం నమోస్తు, భారతీశార్చితాయ తుభ్యం నమోస్తు. 53

వ. అని నమస్కరించి వెండియు. 54

సీ. జయజయ కైలాసశైలనికేతన జయజయ దేవతాసార్వభౌమ
జయజయ గిరిసుతామానసాంబుజభృంగ జయజయ దైవవేశ్యాభుజంగ
జయజయ నిగమాంతసముదయసంవేద్య జయజయ భువనరక్షాధురీణ
జయజయ జలజాతసంభవాండపిచండ జయజయ శాశ్వతైశ్వర్యధుర్య

గీ. జయపురందరహరివిరించనముఖాఖి, లామరస్తోమముకుటాంచలాంచితాబ్జ
రాగమాణిక్యరోచిర్విరాజమాన, చరణపంకేరుహద్వంద్వ జయమహేశ. 55

క. పరమేశ నిన్నుఁ బొగడఁగఁ, దరమే శేషునకు హరిపితామహబలసం
హరులకు సనకాదిమునీ, శ్వరులకు నొక్కింతయైన వర్ణింపంగన్. 56

సీ. మహిమ మీఱఁగ సర్వమంత్రరాజం బైనగాయత్రి కీవపో నాయకుఁడవు
శ్రుతు 'లేకమేవరుద్రోనద్వితీయ' యం చనిశంబు నిన్నెకా వినుతిసేయుఁ
బ్రత్యహంబును 'శివాత్పరతరం నాస్తి' యం చలరస్మృతుల్ నిన్నె తెలుపుచుండుఁ
బురుషోత్తమఖ్యాతిఁ బరఁగువెన్నుఁడు వేయి రాజీవముల నిన్నె పూజసేయు

గీ. జలజగర్భుండు మొదలగు జంతువులకుఁ, బతి వగుటఁ జేసి నీకు విశ్రుతము గాఁగఁ
బశుపతిసమాఖ్య చెల్లె నబ్బురము మీఱ, నిన్నుఁ గొనియాడ నెవ్వరు నేర్తు రభవ.

మ. కరికిన్ మర్కటకీటపోతమునకుం గాలాహికిన్ మాలపో
టరికిం జెంచుకొలంపు బత్తునకు వేడ్కన్ మోక్షసామ్రాజ్యము
స్థిరసౌఖ్యం బొనఁగూర్చి ప్రోచినకృపాసింధుండ వాహాభిధిన్
సరియే యీహరికబ్జవేల్పుదొర లెంచ న్నీకు శ్రీకంధరా. 58

గీ. శ్వేతుఁడు మృకండుసూనుండుఁ జేరి నాథ
చేతఁ గడతేనియిడుమలఁ జిక్కి సొక్కి
నిన్ను శరణన్న జముఁ బడఁదన్ని వారి
కెన్నఁటికిఁ జావు లేకుండ నిడితి వభవ. 59

క. హరి తననయనాబ్జములోఁ, దొరలఁగ నొకవేయిసరోజముల నీ
శిరమునఁ బూజించినఁ గని, యిరవుగ నాతనికిఁ జక్ర మిచ్చితివి గదా. 60

క. సురదనుజు లబ్ధిఁ దరువఁగ, గరళము ప్రభవించి జగము గాల్పఁగ దానిన్
సరగున గళమున నిడుకొని, పరిపాలించితివి గద ప్రపంచంబు శివా. 61

గీ. భైరవాకృతియును వీరభద్రమూర్తి, శరభసాళువరూపంబు సరవిఁ దాల్చి
నలినభవదక్ష నారసింహులశిరంబు, లేపుమీఱంగఁ దునుమవె యీశ నీవు. 62

సీ. గడితంపుటపరంజిగట్టుసింగిణివిల్లు గాలిబోనపుఁదిండి కాఁడు నారి
యీరేనుమేనుల నేపు చూపులకోరి యార్ష్యాఁడుతునియలై యలరు వరద
మిరుదుగ మొగముల దొరతేరుపూన్పతి పగటివేలుపు నేలబండికండ్లు
ప్రాఁబల్కుకట్టుములు బలవారువంబులు తెరగట్టుమన్నియ తెగలుబంట్లు

గీ. గాఁగ దిగప్రోల్లుబలితంపుఁగడిమిఁ గూల్చి, జగము నావడి యుడిపి నిశ్శంక వలరు
నీప్రభావంబు బుధులు వర్ణింపఁ గలరె, భానుశతకోటిసంకాశ పార్వతీశ. 63

సీ. పులితరాసంబును బూదిగంధంబును బుఱ్ఱయకంచంబును బునుకపేర్లు
చిలువఱాసొమ్ములు చికిలిముమ్మొనవాలు కంకటికోడ లేడింకపూన
పలుకుటందియలు చావంచ నమ్మొగములు మెట్టబిడారంబు వెట్టకన్ను
చేరికస్తూరి యాలపోతుటెక్కెంబును గ్రొన్నెలతలపువ్వు విన్నదురము

గీ. గలిగి వెలుఁగొందు నీమూర్తిఁ దలఁపునందు, నిలిపి యేప్రొద్దుఁ గొలుతు నన్నెలమిఁ బ్రోవు
శక్రముఖలేఖదేవతాసార్వభౌమ, గిరిసుతానాథ నిఖిలనిర్జరసనాథ. 64

గీ. వేయినోళ్లను మఱి రెండువేలనాల, కలుగలుగు శేషునకునైన నలుమొగముల
ప్రోడకైనను దరమె నిన్బొగడ నింక, వేయునేటికి నను బ్రోవు విశ్వజనక. 65

గీ. అని నుతించు మునీంద్రుఁ గన్గొని శివుండు
సారకరుణామృతార్ద్రసుస్వాంతుఁ డగుచు
నుచితపీఠాంతరమునఁ గూర్చుండఁజేసి
కుశల మడిగి యతిమధురోక్తు లవచించె. 66

క. మునివర సకలజగంబులు, ననివారణముగ జరింతు వచట నచట నీ
కనుఁగొన్న వింత లెల్లను, వినుపింపుము మాకు వేడ్క విస్తరిలంగన్. 67

క. ఏయేజగములఁ జూచితి, వేయే దేశములు గంటి వేయే పురముల్
పాయక పొడఁగాంచితి విప్ర, డాయెడలం గలుగువార్త లచ్చుగఁ జెపుమా. 68

గీ. అనిన నారదుం డిట్లను నభవ సకల, భువనములఁ జూచుకొనుచు నేఁ బోయిపోయి
నవకుతూహలమహితమానసుఁడ నగుచు, భూతలమ్మున నేలూరిపురము గంటి. 69

సీ. బహురత్నవిరచితప్రాసాదములచేత రమణీయమణిగోపురములచేత
నిందిరాకరదివ్యమందిరంబులచేత సుకరశాతపాలికలచేతఁ
దపనీయమయదేవతాధామములచేతఁ బటువజ్రసోపానపటలిచేత
భక్తసాలోన్నతప్రాకారములచేత దివిజేంద్రశిలవేదికలచేత

గీ. విమలపద్మాకరోద్యానసమితిచేత, గంధగజరాజధేనుసంఘములచేత
ధరణిసురముఖ్యసజ్జనోత్తములచేత, భవ్యగతిఁ బొల్చు నేలూరిపట్టణంబు. 70

చ. అసమశరోపమానసముదంచితవిగ్రహుఁ గంటి నందుఁ గ్రొ
మ్మిసిమిక డానిబంగరపుమించులమించుపిసాళిమే సిరుల్
రసికమనోంబుజంబులకు రాగము గూర్పఁ గొలంకలేనిమే
లుస నలరారు నొక్కయెలఁ బ్రాయపుజాలరికన్యకామణిన్. 71

ఉ. అన్నులమిన్నలం ద్రిభువనాంచితరూపవిలాసమాన్యలం
గన్నులఁ గంటిఁ గాని శశిఖండనమండన యెందు నేని న
క్కన్నియవంటిపోయగపుఁగల్కిఁ గనుంగొన లే దెఱుంగ నో
యన్న గణింప శక్యమె మహామహికి దానికడిందియందముల్. 72

ఉ. కొప్పులు పాటికొ మరునికొమ్మ శరంబునఁ గ్రాలుజాళువా
బొమ్మకుఁ గమ్మవింటిసెలపోటరి క్రొవ్విరితోఁటలోని దా
నిమ్మకు నిమ్ముల వ్యాలచునిద్దపుసంపెఁగపూవుకొమ్మ కం
దమ్ములకెల్ల నిక్కడ యనం దగు జాలరిముద్దుగుమ్మకున్. 73

చ. కులుకుమిటారిగబ్బిచనుగుబ్బలసౌరు జగానిగారపుం
దొలుకరికార్మొయిళ్ల నెదురొడ్డ నుకొప్పు మిటారునిద్దపుం

కలికిపిసాళివాలు తెలిగన్నులతీరు గణింప మాయురే
యల కలకంఠకంఠి తలరారునొయారులు దానికుద్దియే. 74

సీ. చిన్నారిజాబిల్లికన్న గేదఁగిపువ్వు వెన్నెలతెలినిగ్గువన్నెలగని
తళుకుపుత్తడిబొమ్మ తొలుకరిక్రొమ్మించుతలిరుజొంపపుమావిపలుకుచిల్క
చక్కెరలప్పగొజ్జఁగినీటిపెనువాఁక కపురంపుబరిణె చెంగలువకొలను
వలపులదీవి జవాదినించినభావి కమ్మకస్తురిక్రోవి నిమ్మపండు
గీ. చిలిలినిద్దంపుటద్దంబుపికిలిబెండు, మగువతలమిన్న వెలలేనిమానికంబు
వాఁగ నలరారు వయ్యొలనాగబాగు, దెలుప శక్యంబె యేలాటివలఁతికైన. 75

సీ. సతిమోమునకు నోడి గందమామ కృశించి వెలవెలనై బైట వ్రేఁగుచుండెఁ
జెలిక్రొమ్ముడికి నోడి తొలుకరిమబ్బులు నిలువెల్ల విషమూని మలలుమట్టె
సువిదపాలిండ్లకు నోడి బంగరుగిండ్లు కాఁకచే నుడుకుచుఁ గఱఁగఁబాఱెఁ
జేడెకన్దోయికి నోడి చేడిసమీలు మిట్టిపాటున నేట బిట్టుపడియెఁ
గీ. దరుణినునుజెక్కులకు నోడి దర్పణములు
మైల వాటిలఁ గొంతఁ గన్నాసియుండె
నేమిచెప్పఁగు నఖిలలోకేశ నీకు
దానిసౌందర్య మెన్న సాతరము గాదు. 76

సీ. ఆలిక్షుల వేణి శైవలరోమవల్లరి సారసవదనకల్హారపాణి
కలహంసగామినికచ్ఛపచరణాగ్ర మకరజంఘాలతాకుబలనయన
కలభోరుకాండకోకపయోధరద్వయసైకతజఘనకింజల్కరదన
కంబుకంధరవీచికావళియావర్తనాభికావివరమృణాలబాహ
గీ. యగుచు భువనాభిరామవిఖ్యాతి నెఱ్ఱదు, వెలయుచున్నట్టియాఘనవేణితోడ
గరుడగంధర్వయక్షకిన్నరనిలింప, భుజగగజగామినులు సాటి పోలఁ గలరె. 77

క. పొడవుగ నెగసి తళుక్కని, పొడచూపి యదృశ్య మగుచుఁ బోవు మెఱుంగుల్
పడఁతుక నెమ్మెయిజిగి కెన, యిడఁగాఁ బోలవుగదయ్య యిందువతంసా. 78

సీ. ఇది కీలుఁజడ గాదు చదువుపల్కుహుమావజీరునివాఁడికటారుగాని
యిది నెమ్మొగము గాదు కోదమతుమ్మెదసారివిలుకానియద్దంపుఁబలకగాని
యివి కటాక్షము లౌన చివురాకుబాకుసాధను గానితూఁపుమొత్తములుగాని
యివి కుచంబులు గావు పూజిరానెలఁబోదుమేలిబంగరుబొంగరాలుగాని
గీ. యిది వలపుకెంబెదవి గాదు మదనభూప
కరవిరాజితపద్మరాగంబుగాని
యనుచు రసికాగ్రగణ్యులు దనయుపయవములఁ
బొగడ నెగడొందు నార యాచిగురుఁబోఁడి. 79

సీ. కలికివాల్గన్నులఁ దిలకించి చూచిన వెడవింటిదొరశరాణవృష్టి గురియుఁ
గులుకుచు జలిబిలి తెలినవ్వు నవ్వినఁ గమ్మగ ప్రపుదుమారమ్ము గ్రమ్ముఁ
దొరతొరవెలయుముద్దులమాట లాడిన సాంపార విరితేనెసోన చిలుకుఁ
బడమిఁ జక్కఁగఁ జూచి యడుగిడి నడిచినఁ బలితంపుఁగెంపురంగులు వెలుంగు
గీ. కచకుచకటిభరంబుచేఁ గౌను వడఁక, నూత్నచామీకరామూల్యరత్నఘటిత
కాంచికాఘటికాఘణంఘణలు సెలఁగ, దాసకులవారి మరునిసిద్ధపుఁగటారి.

ఉ. సుద్దులకేమి నాపలుకు నూనశరాంతకచిత్తగింపు మ
ముద్దియతెక్కుఁ జూపకను మోహనరాతశిలీముఖంబుతో
నద్దిడుకంగఁ బోయి మది నూహ యొనర్పఁగ నట్లు గానిచో
నద్దిర యెల్లవారిహృదయంబులఁ గాఁడి చనంగ నేర్చునే. 81

ఉ. అలరకూన యాలలన యాలవలీదళకోమలాంగి యా
లోలకురంగశాబకసులోచన యామదచంచరీకనీ
లాలక యాసమగ్రతుహినాంశుమనోజ్ఞముఖారవింద యా
పిలకచాళిరో గ్రమణి నీకుఁ దగుం జెలిమాట లేటికిన్. 82

గీ. గంగ యనుపేరు దన కెసఁగంగ భువన, మంగళాకృతిఁ బొల్చునయ్యంగసాల
లామఁ గనుఁగొంటివేని యోస్వామి నీకు, నిరుపమానందసంసిద్ధి దొరకుఁ జుమ్ము.

గీ. అని మునీంద్రుఁ డెఱింగింప నధిపుఁ డపుడె, కొలువు చాలించి యెల్లవారలను బోవఁ
బనిచి తనతోడ రాఁ గోరుపర్వతాధి, రాజపుత్రిక నంతఃపురమున నిల్పి. 84

సీ. జడలు చిక్కులువాపి నడునెత్తి సిగవైచి తావిసంపెఁగపూలదండఁ జుట్టి
నిటలభాగమున నున్నేలిబూదిరేఖయఁ బూపకస్తురిచుక్కబొట్టు వెట్టి
వలువబంగరుకాలువలెవాటు గావించి మొలఁ బట్టుదట్టియమ్ముల బిగించి
నలిచిగాటెంపుమీసలు చక్క సవరించి బవిరిగడ్డము దీరువడఁగ దువ్వి
గీ. కేలఁ జారుకపాలంబు గీలుకొలిపి, మేన నవగంధసారంబు మెదిచి పూసి
గిలుకుపావలఁ దొడిగి యిగ్గిరిశుఁ డప్పు, డతిమనోహరజంగమాకృతి ధరించె. 85

వ. అట్లు జగన్మోహనోదారజంగమాకారంబు ధరించి చనుదెంచి యేలూరి
మహానగరంబుఁ బ్రవేశించి తదంతికప్రదేశంబున నొక్కచోట. 86

మ. కనిరొ స్నిలగబందు బిల్వబదరీఖర్జూరజంబీరచం
దనమందారలవంగచూతలవలీనారంగభల్లాతకీ
పనసాశ్వత్థకపిత్థతాలవటరంభానారికేళాదికా
వనిజాతానికభాసమానము సరోవాపీప్రపోద్యానమున్. 87

సీ. కలకంఠకులకంఠకాకలీధ్వానము ల్చెలఁగి దిగ్వలయంబు చెవుడు పఱుప
శుకశారికాకదంబకమృదుస్వనములు జనుల కామోదంబు సంఘటింపఁ

భ్రమదనృత్యన్మత్తబర్హిణారావంబు లవిరళశ్రుతిపుటోత్సవ మొనర్ప
నవనవమకరందనందితేందిందిరగానము ల్చిరసుఖాకరము గాఁగ

గీ. ఘనమరాళారవంబులు గ్రమ్ముకొనఁగ, బంధురసుగంధగంధిలగంధవాహ
శాబకము లోలి నధ్వకశ్రమము దీర్ప, నతిమనోహరగతిఁ బొల్చె నవ్వనంబు. 88

89

వ. అందు.

సీ. తావులీనెడుగుజ్జుమావిమ్రాకులచెంతఁ బెనఁగొన్నగున్నసంపెఁగలపజ్జఁ
గపురంపుటనఁటిమోఁకలకంటిప్రాఁకిన పరువంపుద్రాక్షపందిరులక్రింద
గములుగమవలచుచొక్కంపుగొజ్జఁగిచెట నేటఁజక్కెరకడ నిరువుకొన్న
బలితంపుఁజెంగల్వబావులకేళివులఁ బన్నినచలువచప్పరమునీడ

గీ. నందముగఁ బొల్చునిద్దంపుఁజందమామ, రాలఁ గట్టినజాలువామేలితిన్నె
మీఁద మోదంబు దనకొత్త మిక్కుటంపు, ఠీవిఁ గూర్చుండె జంగమదేవుఁ డపుడు.

91

వ. అయ్యవసరంబున.

సీ. కురులుచిక్కులు విప్పి కొప్పు విప్పుగ దిద్ది యసదుకస్తురిబొట్టు నొసలఁ బెట్టి
వలిపెచెంగావిపావడ చక్క సవరించి కలికిబంగరుచేలఁ గట్టి ఘటించి
చిలుఁగుపైఠాణికంచెల గుబ్బలు బిగించి గడితంపువలిగమ్మగలప మలఁది
కలికికన్నులమించుకజ్జలంబు ధరించి యలరుసంపెఁగదండ లరుత నించి

గీ. హారకేయూరకటకమంజీరకాంచి, కాంగుళీయకకర్ణపత్త్రాదివివిధ
మణివిభూషణనిర్మలఘృణులు వెలుఁగ, గంగశృంగారలీలావృతాంగి యగుచు.

గీ. నెచ్చెలులఁ గూడి వేడుక లచ్చుపడఁగ, నొచ్చె మొదవనివాల్మిమైఁ బెచ్చుపెరిఁగి
పచ్చవిల్కానిమేటిరా లచ్చి యనఁగ, వచ్చి చెచ్చెర శృంగారవనము సొచ్చి. 93

క. చొచ్చి ఝుణంఝుణనినదస, ముచ్చయరంభాసమానమోహనకటకో
ద్యచ్చరణసరసిరుహ యై, విచ్చలవిడిఁ బూలుఁగోసె వెలఁదులు దానున్. 94

చ. చిలుకలఁ దోలి కోయిలలఁ జిందరవందరగాఁగ నేలికే
కుల బెదరించి తుమ్మెదల గుప్పునఁ బాఱ నడంచి యంచలం
గొలకులఁ బాసి జక్కవలకు న్నిలరాయిలుచూపి పూఁబొదల్
వలఁగొని దూఱి కప్పురపుఁబంతుల దాటి విహారలీలలన్. 95

గీ. కప్పురము లేఁచి లతికానికాయ మూఁచి, పాదపము లెక్కి తియ్యనిపండ్లు మెక్కి
సరసగతి డాసి తావిక్రొవ్విరులు గోసి, చెలులు పుష్పాపచయకేళి సలిపి రోలి. 96

సీ. కనకాంగి నీనాసికకు జోక యగువీఁకఁ గనుపట్టుచున్నవి గంధఫలులు
శుకవాణి నీవాతెఱకు సాటి యగుపాటిఁ దనరారుచున్నవి దాసనములు
ముకురాస్య నీగుబ్బలకు నుద్ది యగుబుద్ధి నింపూనుచున్నవి యీడెపండ్లు
కలకంఠి నీనాభికకు సరి యగుమురిఁ బొలుపొందుచున్నవి పొన్నపూలు

గీ. ముగుద పిదం తెమ్మల కెన యగుపొగరున, మరువుఁ జూపుచు నున్నవి మొల్లమొగ్గ
లనుచు నన్యోన్యసరసోక్తు లాడుకొనుచు, ననలు గోసిరి సరసిజాననలు మెనసి.

ఉ. అప్పుడు జంగమేశ్వరుఁ డొయారపు దద్దయు మీఱ వేడ్కతో
గుప్పున లేచి పాదములగు త్తపుఁబావలు మెట్టి లీల న
య్యొప్పులకుప్ప లున్నయెడ కుబ్బలరారఁగఁ జేరి కోరికల్
చొప్పడ మ్రోల నిల్చి మదిఁ జొక్కుచు నబ్బురపాటు వాటిలన్. 98

సీ. చిన్నారిమోమునఁ జిలుగుచెమ్మటఁ గ్రమ్మఁ గొనబాఱుపువ్వులఁ గోయుదాని
గడితంపు శెరుఁగొండఁ గ్రాఁగినసెమ్మెయిపిడల నందంద నిలుచుదానిఁ
దాతివ్రేఁ బొదరిండ్ల దూఱుచో నడలిన క్రొమ్ముడి సవరించుకొనెడిదాని
గుత్తంపువలిగుబ్బిగుబ్బచన్నులమీఁద నలుకొన్న సరులిమ్ము కొలుపుదాని

గీ. పిటుమీఱంగ జిలిబిలిపాటఁ బాడి, బోటులకు సంతసం బెదఁ బూచుదాని
వన్నియలకెల్ల మిన్నయై యున్నదానిఁ, జిన్నిప్రాయంపుజాలరికన్నెఁ గనిరొ.

చ. కని యొనలేనికూర్మి మదిఁ గ్రమ్మఁగ నమ్మగమిన్న మిన్నకా
మనసిజరాజ్యలక్ష్మి యగుమానినిదగ్గఱఁ జేరి కోరికల్
బెనఁగొన నార యాకలుకుబి త్తరిగు త్తపునిండుగౌఁగిటం
దనివిసనగా సుఖింపక నితాంతలతాంతశరార్తి యారునే. 100

క. అన్నుల మొందతి నేనియుఁ, గన్నులఁ జూచితిమిగాని గరుడాహిమరు
త్కిన్నరనరభామలు నీ, కన్నెలతలమిన్నఁ బోలఁ గలరే యొన్నన్. 101

గీ. సకియసెమ్మోము పున్నమచందమామ, కలికికన్నులు వాలుగగండుమీలు
పాలఁతిచనుగుబ్బ లపరంజిబొంగరాలు, తరుణిచెక్కులు మృదునవదర్పణములు.

గీ. కలికి పదియాఱువన్నెబంగరుసలాక, గావలయు నద్దిరా యట్లు గాకయున్న
నఖిలసంగపరిత్యాగు లైనయతుల, డెందములకైన నాస పుట్టింపఁ గలదె. 103

చ. పగడము బంధుజీవకముఁ బంకజరాగము దాసనంబు లేఁ
జిగురును బింబికాఫలముఁ జెందిరముం దిరమొప్ప నిప్పడే
ముగుదయమిన్న తియ్యనగుమోవికి సాటి యటంచు నెంచఁగాఁ
దగదుగదా తగం దగవుదప్పి వచించుట దోసమేకదా. 104

చ. మెఱుఁగమిటారిగుబ్బలును ముద్దులుగారుమెఱుంగుచెక్కులుం
దళుకుపిసాళిచూపులును దమ్మివిరి న్నిరసించుమోము క్రొం
దొలుకరిమబ్బులం దెగడుదోరపుఁగొప్పును గల్గి యొప్పు ని
క్కలికియలంతిజవ్వనము గన్నులపండువ యయ్యె నద్దిరా. 105

సీ. గజనిమ్మపండులఁ గజిబిజి యొనరించి మాలూరఫలములఁ గేలిసేసి
తమ్మిమొగ్గల చౌకాటమ్మెల్ల సడలించి క్రొన్ననబంతులఁ జిన్నఁబుచ్చి
కరికుంభములఁ దిరస్కారంబు గావించి యపరంజిగిండుల నపహసించి
పొన్నకాయలసౌరు సన్నగిల్లఁగఁ జేసి జక్కవకవ నెకసక్కె మాడి
గీ. మేలిరతనంపుబలుబొంగరాలఁ దెగడి, కనకధాత్రీధరేంద్రశృంగములఁ గేరి
లీల నలరారు నారమే లీలతాంగి, కులుకుసిబ్బెపువలిగబ్బిగుబ్బదోయి. 106
గీ. బాలికామణిపెన్నెరుల్ బారఁ జేసి, చేడియలమిన్నకన్నులు చేరఁ జేసి
కలికివలిగబ్బిగుబ్బలు గాఢఁ జేసి, చేసి నడుమేల మాయంబు సేసె నజుఁడు. 107
చ. నిలుకడఁగన్నకార్మొయిఁగునిద్దపుఁబల్కుమె నేర్చుకొన్న క్రొం
దళుకుపసిండిబొమ్మ మెఱుఁతావులుగాంచినమానికంబు చే
ష్టలుగలగుజ్జుమావి దిగఁజాఱిననిర్మలచంద్రరేఖ యీ
యలికులవేణిసోయగ మయారె యొయారుల నెందుఁ జెందునే. 108
ఉ. అద్దిర నాదు దీవి నెన రబ్బినగొబ్బునగుబ్బదోయిఁ జే
కొద్దిగఁ బట్టి కౌఁగిటను గూర్చి నిగారపుమోవిసారకు
స్సుద్దులుగొంచు మన్మథవినోదముల న్విహరింతుఁ గానిచో
నెద్దియు నామనంబున కొకించుకకోరికఁ దీర్ప నేర్చునే. 109
క. అని పలుకుచు మెల్లన యా, వనితామణిఁ జేర నరిగి వలపులు నిగుడన్ 110
మనసిజమదసంహారుఁ డి, ట్లనియెన్ మృదువచనరచన లలరారంగన్.
క. ఎవ్వతవు నీవు దవ్వుల, నువ్వులఁ బోయంగవచ్చి పొలుపారకుతే 111
జవ్వనపుమేను గందఁగ, నివ్వనవీథిం జరింప నేమిటి కబలా.
క. కామునిఁ బూజ యొనర్పనొ, హైమవతీరమణునకు సమర్పణ యిడనో 112
గోముగఁ బాన్పలరింపనొ, యేమిటికీపూలు గోసె దిభరాడ్గమనా.
క. కొమ్మలను గూడి క్రొవ్విరి, కొమ్మలపై నిమ్ముమీఱఁ గూరిమిమరునా 113
లమ్ముల నెమ్మదిఁ ద్రిమ్మకు, కుమ్మెదలఁ గలంచె దిట్లు దోసము గాదే.
క. చెంగల్వలువలెనో గొజ్జెంగులు గావలెనో మంచిచేమంతులు సం 114
పెంగలువలెనో తెచ్చెద, శృంగారవతీలలామ చెప్పుమ నాకున్.
క. కొమ్మా కొమ్మా యిదె విరి, కొమ్మ కరమ్మలని సోలసి కోసితి నీకై 115
రమ్మా పూఁబొదరిండ్లకు, నిమ్మారఁగ మతియాఁ గోసి యిచ్చెద నచటన్.
క. జిలిబిలిచెమ్మట మోమున, నలముకొనం బొదలవింట నలసెద వేలా 116
వెలిపూసురటి న్విసరెద, నిలుమా యొక్కింతసేపు నీరజవదనా.
క. నను లాఁతివానిగా నె, మ్మనమునఁ దలఁపంగఁ జనదు మానిని వేడ్కన్

నునుగప్పరంపువిడె మిది, గొనుమా యనుమాన మడిగి కువలయనయనా. 117

వ. అనిన నేమియు మాటాడక గంగ యూరకుండినఁ దర్పణీజనంబు లజ్జంగమ
యయ్యం గనుంగొని యిట్లనిరి. 118

క. ఎవ్వఁడవు రోరి యీ విధ, డిద్వేధమున నాము మీతి యేఁకటమ వనిం
బువ్వులఁ గోయుచు మెలఁగెదు, జవ్వనులం జెనకి పాదునఁ జాగితివి భళీ. 119

క. ఏరా గారా మారఁగ, నారాటం బెత్తి హత్తి యబలలఁ జెనకన్
మేరా తీరా యూరక, పోరా పోరాము లడిగి పాన్పొటకైనన్. 120

వ. అనిన వారివచనంబులు సరకుఁగొనక వెండియు జంగమేశ్వరుండు గంగం
గనుంగొని. 121

గీ. పువ్వుబంతు లాసఁగవే పువ్వుఁబోఁడి, చిగురుటాకైన నీగదే చిగురుఁబోఁడి
దండఁ గూరిచి యిదుము వేదండయాన, యనుచు మెల్లనె నర్మోక్తు లాడుకొనుచు.

సీ. కిన్నెర మీటి కస్తిటి సన్నలు సేయుఁ బకపక నగి రోలపదముఁ బాడుఁ
గంగేలలాంతంబు గిరగిరఁ ద్రిప్పు లోఁ జొక్కుచు వెడవెడ మెక్కుమెక్కు
లింగ లింగ యటంచుఁ జెంగున దాఁటు మీసలు గీటు గడ్డంబుఁ జక్కఁదువ్వుఁ
గులుకుచు జిలిబిలిపలుకులఁ జెప్పు గామిడి యయి పైటకొం గొడిసి తిగుచుఁ

గీ. దిరిరి బలిమాలి దిక్కులు దిరిగి చూచు, నవలి కరుగుచోఁ ద్రోవ కడ్డపడి నిలుచు
వలపుమీఱంగఁ జెలిమునల్ గోలుపుకొనుచుఁ, గోడెప్రాయంపుజంగమకులవిభుండు.

క. క్రొమ్మావి కొమ్మచివు రదె, కొమ్మా కెంగేల నందుకొమ్మా యని మే
లమ్మాడుఁజెలువపయ్యెదఁ, గ్రమ్మినవలిగుబ్బ ద్రోయఁ గనుఁగొను వేడ్కన్. 124

వ. ఇత్తెఱంగున హొరంగునం జెలంగి మెలంగుజంగమపుంగవుం గనుంగొని యంగనా
మణు లిట్లనిరి. 125

క. మున్నెప్పుడుఁ గొమ్మలతో, నెన్నికగాఁ దిరిగినాఁడ వేమి బళా మేల్
కన్నెలవెంబడిఁ బడి కదు, మున్నతికెల మెలఁగె దిట్లు మోసంబుగదా. 126

క. కొంచక మున్నెందఱి భ్రమయించితివి గదా చెలంగి యీవేసమునన్
మంచిది సిదత్తురము ల్పోకించుక మాయిడల సాగ వీ లామాటల్. 127

సీ. కరతాళగతు లెసంగఁగఁ దందనా ల్వాడి చొక్కుచుఁ జిందులు ద్రొక్కఁడేమి
కిలకిల నగుచుఁ గస్తిట సన్నలు సేసి వలిపువ్వుఁబోఁదలకుఁ బిలిచెదేమి
గరువంపుఁజిన్నరాగము దీసి యబ్బురపాటుగాఁ గిన్నెర మీటెదేమి
చెలరేఁగి గురవప్ప శివ యంచు నటునటె వెడవెడ గఁతుల వేసెదేమి

గీ. కడిఁదిరియొయ్యార మేపార నడరి మించి, విరులబంతులఁ దెమ్మని వేఁడెదేమి
బోగు లెచ్చట యిల్లాలిబోటు లెచట, కానిబుద్ధులు మాని వేగంబె చనుము.

క. అనవిని జంగమ కోడా, ననబోఁడుల నీసడించి నగుచుం గన్యా
జనచూడారత్నంబుం, గనుఁగొని వెండియును నేర్పు గదురఁగఁ బలికెన్. 129

ఉ. అంగన నిన్నుఁ గంటి నెఱియం గనుపండువుగాఁగ నేఁడు నీ
బంగరుబొంగరాల కెనవచ్చుమిటారపుగబ్బిగుబ్బ లు
ప్పొంగఁగఁ గౌఁగిలించి వలపుల్ దలకొత్త సుఖంపఁ జేయవే
జంగమవారిపాపఁడ భుజంగకలాపమనోజ్ఞభూషుఁడన్. 130

క. వెండియుఁ బైఁడియు నారయఁ, గొండలవలె నుండు మెండుకొని యెప్పుడు నో
యండజగామిని చూడ న, ఖండమహోన్నతవిభూతిఁ గలవాఁడఁ జుమీ. 131

గీ. ఎంతకన్నను నీడక న్నులుఁగకుండ, గరిమ నుండుదుఁ దలపువ్వు గందకుండ
నెలఁత నన్నేలు చిరసుఖాన్వితునిఁ జేసి, నిన్ను నేఁ బ్రొద్దుఁ దలమీఁద నిలుపుకొందు.

గీ. అంబుజాక్షి కుబేరునియంతవాఁడు
బలియుఁ డొక్కఁడు చెలికాఁడు గలఁడు నాకు
మఱియుఁ దఱుఁగనిసిరి గలనెఱ యనంగ
గలఁడు గద నాకు బ్రహ్మను గన్నవాఁడు. 133

క. మేనెల్లఁ దెల్లఁబాఱెను, గానంబడ దిప్పు డొక్కకన్నులతంబుల్
జానరవిజడలుతంటెను, జానరో నినుఁ గోరి పైఁదొసంగులు వడుటన్. 134

గీ. అన్న మెన్నడు నెఱుఁగ నీయానఁ గన్ను, దెఱవ వెఱతును మంటచేఁ దెఱలుచుండు
మేను నగ మఱ్ఱ్యేఁ గుత్తుకలోనిచేఁదు, వదల దలివేణి నీమీఁదివలపుకతన. 135

క. పులికిని భూతంబునకున్, బలితపుమత్తేభమునకుఁ బాముకు నెదలోఁ
దలఁకక తిరిగెద నెప్పుడుఁ, బొలఁతీ నీమీఁదివలపు పారిఁబోరిఁ బెరయన్. 136

శా. రావే మత్తచకోరచారునయనా రావే జగన్మోహినీ
రావే రాజమరాళకాబగమనా రావే లతాంగీమణీ
రావే పూర్ణసుధామయూఖవదనా రావే మిళిందాలకా
నావెంటన్ రతికాగృహంబునకుఁ గందర్పాహవక్రీడకున్. 137

క. మారుని నేఁ మును గెలిచితి, వైరము దీర్పంగఁ బూని వాఁడిపు డెదిరెన్
హా రమణీరతిరమణుని, మారవుణీ నన్ను రతుల నలరింపఁగదే. 138

సీ. కొమ్మకొమ్మనికమ్మకమ్మావిపానకం బెమ్మెలోఁ గ్రోలంగ నియ్యరాద
తళతళల్ దులకించు తెలుకువాల్గన్నుల సొంపార మామెత్తి చూడరాద
నిక్కచక్కనిగుబ్బ లక్కునఁ గదియించి బిగియారఁ గౌఁగిటఁ బెనచరాద
ఘనజఘనస్థలఘటితనీవిబంధ మెడలించి మరుకేళి నెనయరాద

గీ. చిల్కచిల్కనఁ జెనియల్ చిలుకఁ బలికి
పలుకఁగారాదె సిగ్గు నిప్పచ్చరముగఁ
జెలులటక్కులఁ దలఁపున నిలుపఁబోక
మానిసిమణి తమిఁ దీర్పు మనుపు మిత్రుఁడు. 139

క. అగ్గలపువలపు సొలపులఁ, బెగ్గిలి నిను వేఁడుకొనెదఁ బ్రియమారఁగ నా
బిగ్గఁ గవుంగిటఁ గూర్పవె, సిగ్గెల్లను వీడనాడి చిగురుంబోఁడీ. 140

క. నన్నన్యంగా నెన్నక, సన్నకసన్నగను గోర్కె సమకూర్పవె నీ
కన్నెతికపుమున్నెతికపు, మున్నెతికలు మూపనేల ముద్దులబాలా. 141

వ. అని యనేకప్రకారంబులఁ బ్రార్థించిన నమ్మించుఁబోఁడి యించుక తల వంచి యూరకున్న సంగడికత్తియ లజ్జంగమేశ్వరున కిట్లనిరి. 142

క. జంగమదేవర పని యొక, భంగిం దాగిలిమి గాక బాపురె నిన్నుం
భంగించి పాఱఁ దఱుమనె, లాంగక మతియెక్కరైన లోకం బెఱుఁగునా. 143

క. ఆటమటి టేటికి మాలో, మతిపతిఁ గొఱగానివెడఁగుమాటలు పలుకన్
వెఱవవు మంచిదె మాచే, నెతఁగెదుగద యింక నిపుడు హీనగుణాంకా. 144

చ. సరిసరి మంచిజాణవె విచార మిఁకేటికి సన్యకామినీ
సురతవిహారలంపటతఁ జొక్కుచు మేలము లాడవచ్చె నీ
కరణి మెలంగుచుండుటకుఁ గాదనువారలు లేరు ధాత్రిపై
హరిహరి యింతదుండగపుటాటలఁ గంటిమె యెందు జెనియుఁడా. 145

క. తిరుసుకదినుసీ వెంతర, కర మరుదుగ నడుటఁ గన్ను గలవాఁ డైనం
దరలి చనగలఁడె మాతో, విరసించి యహాహా కడిందివింతలు పుట్టెన్. 146

క. కావరమున మాచెలిపై, నీవిధమునఁ గన్ను వేసి యొలవించెద హా
మావారు విన్న జంగమ, దేవర నసుకొన్న నీకుఁ దిప్పలు రావె. 147

వ. అనిన నజ్జోగిరాయండు వారల కిట్లనియె. 148

మ. పలుచందంబుల వేఁడుకొన్న నకటా బాలామణిం గూర్పకే
చల మారం గలఁగిం(హీ)పఁజూచితిరి వాచాలత్వము ల్మీఱ నె
చ్చెలులి ట్లందఱు మీరు గల్గుటకు రాజీవాననుం గంతువా
లలయందూపులపాలఁ బో నిడెదరా హా యెంతగయ్యాళులే. 149

మ. కలకంఠంబులు శారికల్ శుకములుం గాదంబముల్ భృంగముల్
బలము ల్తోడుగ వెంట నంటి కొలువన్ బాలానిలంబు ల్కెలం
కుల రాఁ బంకజవైరి మింట వెలుగం గో యంచుఁ బెల్లార్చి మీ
కలకంఠీమణిపై మరుం డెదురుచోఁ గాపాడఁగా నేర్తురే. 150

వ. అని పలికి వెండియు గంగం గనుంగొని. 151

క. ఉన్నవిధంబున వేఁడిన, సన్నుత నన్నుఁ గనుఁగొక్క సమకూర్పక పా
మన్నంది బొంగి పొరలెద, వన్నన్న గణింప బల్గయాళివి గదవే. 152

క. తాఱుచుఁ బూపొదలెల్లను, దూఱుచు బలితంపుఁజెట్లతుది కెక్కి వడిం
జాఱుచుఁ బెద్దలయానతి, మీఱుచు విహరింప నీకు మేరయె చెప్రమా. 153

క. పలుమఱుఁ బతిమాలిన లోఁ, గలఁక వహించుకొని లోఁతు గనఁబడనీ కీ
మలకలఁ బెట్టెదు నీకు, న్నిలువెల్ల విషంబు గదవె నీరజగంధీ. 154

క. విను విను నాపలు కిప్పుడు, వనజాతముఖీలలామ వాలెము నాతోఁ
బెనఁగొనఁగఁ జనిన నవ్వుల, ననితము భంగములపాల వడలెదవు సుమీ. 155

గీ. అనినఁ జెలువవ్వు లోలోన నడచుకొనుచు, గంగ తనతప్పు క్రొవ్వాడికలికి మాపు
లతనుకిరిగల్వతూపులై యతని కాఁడ, నింపు దీపింప మెల్లన నిట్టు లనియె. 156

క. భళిభళి సర్వజ్ఞుఁడవే, పలుకుల కింకేమి లాఁతిపకుచుల వెంటన్
బలఁగొని తిరిగెదు నిన్నుఁ, యిలఁ గాదనువారు లేరె యింతటివారల్. 157

గీ. పరసతీలోలుఁడవు నీవు బాలి మీఱి, నచలసంస్థితి సానుల వంటి తిరుగఁ
జెల్లుగా కిట్టు లిల్లాండ్రఁ జేరి మెలఁగఁ, జనునె నీనెయ్య మిఁకఁ జాలు చాలుపొమ్ము.

గీ. అని పలుకుచున్నచోఁ జెలు లద్దిరయ్య, శోలెజంగంబు నీ కింతజోలి యేల
నతి భళా పదపద తియం చరిదిహాయలు, గదురఁ జనుచెంది రిండ్లకు గంగఁగూడి.

క. అత్తఱి జంగమరాయఁడు, చిత్తమున తత్తరముఁ జెందఁ జిడిముడిపడుచున్
బిత్తరిపోతు లెదఁ బెనఁగొన, మెత్తంబాటూని చనియె మెల్లనఁ బురికిన్.

వ. చని యొక్క వివిక్తదేవతాగారంబున సుపవిష్టుండై యుండె నని సవ్యసాచికి గాం
గేయుం డెఱింగించిన నతం డతని నవ్వాలికథావిధానం బెట్లని యడుగుటయును.

ఆశ్వాసాంతము.

మ. శరదిందూపమదేహ నిర్జితవిపక్షవ్యూహ కైలాసభూ
ధరశృంగాటకగేహ దీనజనసంత్రాణామితోత్సాహ భా
స్వరగోవల్లభవాహ పర్వతసుతాసంభోగకేళీకళా 163
నిరతాధ్యంచితమోహ సారబలనిర్నిద్రాగ్రబాహార్గళా.

క. కరుణావరుణాలయ గిరి, శరణా శరణాగతార్తజనఘనభయసం 164
హరణా తరుణాభామృత, కిరణాభరణా సమగ్రకీర్తిస్ఫురణా.

మాలిని. పురదనుజవిభంగా భూషితోద్యద్భుజంగా
సురుచిరధవళాంగా సూరిచేతోబ్జభృంగా
కరకలితకురంగా కాంతగంగోత్తమాంగా
తరణిశశిధరాంగా దైవవేశ్యాభుజంగా. 164

గద్యము. ఇది శ్రీమత్కుక్కుటేశ్వర కరుణాకటాక్ష నిరీక్షణ సంలబ్ధ సరసకవితా సామ్రాజ్యధురంధర ఘనయశోబంధుర కౌండిన్యసగోత్ర పవిత్ర కూచిమంచి గంగనామాత్యపుత్త్ర సకలసంస్కృతాంధ్రలక్షణకళాకౌశలాభిరామ తిమ్మకవి సార్వభౌమప్రణీతం బైనశివలీలావిలాసం బనుశృంగారరసప్రబంధంబునందుఁ బ్రథమాశ్వాసము.

ద్వితీయాశ్వాసము.



రాజితగుణసంగా
ఘోరాఘతమఃపతంగ కుతలశతాంగా
తారేశహారనారద
హీరాభశుభాంగ కుక్కుటేశ్వరలింగా. 1

వ. అవధరింపుము పాండునృపాలనందనునకు గంగానందనుం డిట్లని చెప్పం దొడంగె
నట్లు శాంబరి జంగమేశ్వరుండు వివిక్తదేవతాగారంబున వసియించి యున్న
సమయంబున. 2

గీ. సకలలోకాధిపతి యైనశంకరుండు, గంగకై బిట్టు వంతలఁ గలఁగుచుండెఁ
బగలు సేయుట తగదని పరచె ననఁగఁ, గమలహితుఁ డస్తశైలశృంగమునఁ జేర.

గీ. కాలకంఠుండు జాలారికన్నె తనకు, నబ్బ దని యుబ్బి తాండవం బాడుచున్నఁ
జడలఁ బర్విన కెంజాయజడ లనంగ, నంబరస్థలి సాంధ్యరాగంబు మెఱసె. 4

గీ. చిగురువిల్కాఁడు దనతోంటిపగఁ దలంచి
విశ్వరూపంబు దాల్చి కోవెలలు నగులు
గ్రమ్ముకొని కొల్వఁ జంద్రశేఖరునిమీఁదఁ
గడఁగి దండెత్తె ననఁగఁ జీఁకటులు పర్వె. 5

క. సుర లప్పు డంబరకేశుని, శిరమునఁ బూజించుచున్నఁ జెన్నారెడు క్రొం
బరువంపు బొండుమల్లియ, విరు లనఁ దారకలు గగనవీథి న్మెఱసెన్. 6

క. మారునకు గంగకుఁ జెండిలి, సరగున నగు నని నిలింపసతు లారతు లీ
గరములఁ బట్టిన పళ్ళెం, గరుపళ్లెం బనఁగఁ దుహినకరుఁ డుదయించెన్. 7

గీ. భవుఁడు జాలారికన్నకై బడల నొడలి, విరహపరితాపజనితపాండురమరీచు
లబ్బురంబుగ జగములఁ బ్రబ్బె ననఁగఁ, బండు వెన్నెల దెసల నిండుకొనియె.

ఉ. జంగమరాయఁ డయ్యెడల జాలరితేమరుయోయార మాత్మ వే
భంగుల నెంచి దర్పకుని బారికి బిట్టు చలించి యార సా

రంగవిలోచనామణిపరాకున నగ్గిరించి యేగుచో
బంగరుపైఁటకొం గొడిసిపట్టి పెనంగక పోవనిచ్చితిన్. 9

ఉ. గద్దరిబోటికత్తియలు గ్రమ్మి నయమ్ముగఁ బెక్కులాగులన్
సద్దులు సేయఁగా భ్రమసి జంటఁ బెనంగఁగ నేరనైతి నే
నుద్దులకేమి యాపలువజోటులపంతము దీఱె నేఁడు నా
బుద్ధికి మోస మయ్యెఁ గద బూమెలగీములు వామలోచనల్. 10

చ. మరుఁడు విరోధి చంద్రుఁడును మందసమీరుఁడు నేల నిల్వ రీ
పరభృతశారికానికరబర్హిమరాళశుకీమధువ్రతో
త్కరములు నాకు భూతములు కంజముఖీమణి బల్గయాళి హా
హరిహరి యింక నీసరసిజాంబకబాధల కెట్లు దాఁటుదున్. 11

ఉ. ఏగతిఁ దాఁటువాఁడ నిఁక నెవ్వరి నేక్రియ వేఁడువాఁడ న
బ్జాగిరి నింక నెందు సులభంబుగఁ గన్గొనువాఁడ నెట్లు పై
వేగినదాకఁ దాఁకువెడవిల్తునితూపుల నోర్చువాఁడ నా
హా గురులింగ దానిహొయలాత్మఁ దలంచిన గుండె ఝల్లనున్. 12

ఉ. హా వికచారవిందముఖి హా మదమత్తమరాళగామినీ
హా విబుధేంద్రనీలరుచిరాలకజాలక హా విలాసినీ
హా వరవర్ణినీజనశిఖాగ్రమణీ రమణీ ననుం గదున్
భావభవప్రసూనశరబాధల కగ్గము సేసి యేగితే. 13

క. చిరసుఖదాయిని వని నిను, నిరవొప్పఁగ వేఁడుకొనిన నిటు భంగములం
బొరయించి లోఁతు చూపక, దరిఁ జేర్పక సుళ్లఁ బెట్టఁ దగునే గంగా. 14

క. నీకరుణామృతధారా, శీకరములఁ బైనఁ జిల్కి చెచ్చెరఁ దాపో
ద్రేకము చల్లార్పం గదె, రాకాహిమధామసమతరంగా గంగా. 15

వ. అని మఱియు విరహావేశంబున. 16

ఉ. ఎక్కడ నల్కడైన జలకేతన వచ్చె నటంచు లేచి న
ల్దిక్కులు సూచి కానియెడ దీనత నుస్సురటంచు నూర్చు నే
చక్కట నెద్ది గన్గొనినఁ జాన శుభాకృతిగాఁ దలంచు హా
చక్కెరబొమ్మ యంచుఁ బలుచందములం బలవించు సారెకున్. 17

ఉ. కన్నులు మూయుఁ ద్రుళ్లిపడి గ్రక్కున దిక్కులు రోయు నూరకే
సన్నలు సేయుఁ బై పలువఁ జుఱ్ఱున నవ్వులఁ ద్రోయు మింటిపై
వెన్నెలఁగాయుచందురుని వేఁడిమిఁ దాఁ బెడఁబాయు నద్దిరా
చిన్నెలజంగమప్రభుని చిత్తవికారము లెన్నఁ జిత్రముల్. 18

క. అలికీరశారికాపిక, కలహంసమయూరకోకిలారవకురలీ
కలరవముల కులికిపడుం, జలిమలయల్లుండు గుండె ఝల్లని లీలన్. 19

వ. మఱియును. 20

క. మదసాదాసకులాంబుజ, వదనామణికొలకు నేను వందురఁ బోఁడి
కదనా యిటులేపఁగ నళి, గద నాచే నైనతోంటికల మఱచితివా. 21

గీ. మొదల నిలమీఁదఁ బడఁదన్ని పిదప నాద
రించి తలనుంచుకొనుటకు మంచిలెక్క
హా గురుద్రోహి వగు నెల్ల నగపడంగ
నన్ను బన్నంబునొందింపఁ జన్నె చంద్ర. 22

వ. అని బహుప్రకారంబుల మనోవికారంబులం బొరలుచుండె నంత నిక్కడ. 23

గీ. గంగముద్దుగుఱ్ఱఁడు నాజంగమయ్య, చెలువుమదినెంచి వలపులు చెంగలించి
యంగభవశాతచూతసాయకపరంప, రావికంపితహృదయరాజీవ యగుచు. 24

చ. కళవళపాటుతో నులకకంకటిపై మెయిఁ జేర్చి తద్దయున్
సోలయుచు హావిమానితప్రసూనములు వే సడలించి వైచి యూ
ర్పులు నిగుడించుచుం జెలిమిబోటులకొట్టు సహించుచుం గడున్
వలపులవెచ్చ హెచ్చ మదవారణయాన మదిం జలించుచున్. 25

క. చిలుకలు నంచలు రొదలుచుఁ, బిలిచిన మాటాడ నోడి బెగ్గిలుచు మదిం
గలఁగుచుఁ బండుచు లేచుచు, బలవించుచు వగలఁ బొగిలి భామలఁ బడుచున్.

మ. తలయూఁచుం దనలోనఁ దానె నగుఁ జెంతం జేరఁగానీక నె
చ్చెలులం దిట్టుఁ గనుంగవం బడిబడిం జిప్పిల్లు బాష్పంబులున్
తెలివారుం గొనగోళ్ల మీటుఁ బొగలున్ దివ్యప్రతాపోజ్జ్వల
జ్జలజాతాంబకశాతచూతవిశిఖస్ఫారానలజ్వాలలన్. 27

వ. ఇట్లు విరాళిం గ్రాలుచుండి మఱియుం దనలోన. 28

ఉ. ఏటికిఁ బువ్వుఁదోంపునకు నేఁగితి నేఁగిన నందు నీటునం
బాటిలుచున్న క్రొందలిరుఁబ్రాఁకుభుజంగము నేలఁ గంటి న
న్నేటి నటుల్లసంగొని తమిం గవగూడక యేలవచ్చితిన్
బూటకపుంబొలంతుకలు బూమెలఁ బన్ని రికేమిసేయుదున్. 29

వ. అని జంగమేశ్వరుం గురించి యిట్లనియె. 30

గీ. చిగురువిల్కాని గెల్చు నాసొగసుకాఁడు, లీలమై నచ్చి న న్నతిమాలుకొనిన
చేలనై యుపేక్ష బొమ్మంటి జాలిమాలి, చెల్లఁబో నింక నే నేమి సేయుదాన. 31

ఉ. అక్కట గబ్బిగుబ్బగవ నక్కునఁ జేర్చి కవుంగిలించి క్రొం
జక్కెరమోవిపానకము సారెకుఁ జాల నొసంగి వానిలోఁ
జక్కెరవింటిమేల్పరుదుసంగరలీలను ఖింపకున్నచోఁ
గ్రక్కున వాకు నీసుమశరప్రదరానలతాప మారునే. 32

ఉ. కిన్నెర మీటుచు న్నగలఁ గేరి యలంతిగఁ బాటఁ బాడుచున్
సన్నలు సేయుచు న్నగవుచన్నులపైఁ గనువేసి డాయుచున్
సన్నుత నన్నుఁ బూఁబోదలచాయకు రమ్మని వేఁడునీహొయల్
గన్నులఁ గట్టినట్టు లగుగద్దరిజంగమరాయసారకా. 33

ఉ. ఇందునిభాననామణుల నెందఱి నెందఱి మున్నుభ్రమించి శ్రీ
నందనుఁ బాఱఁద్రోచితివి నన్నటుల న్వలయించి నెమ్మదిం
గొందల మందఁజేసి యిటకో చనుదెంచితి నీకుటారపుం
జంద మెఱుంగనైతిఁగద జంగమరాయ సతీమనోహరా. 34

క. మారాశుగశుకమధులి, ట్పారావతపికమరాళబర్హిమరున్నీ
హారాంశులనడి కళికెద, రారా నన్ బ్రేమ నేలరా రభసమునన్. 35

గీ. పూలు పన్నీరు గంధంబుఁ బోఁక లాకు
లనఁటిపండులుఁ జక్కెర యగరుఁ గప్పు
రంబుఁ గస్తురిఁ గూర్చి యర్చన లొనర్తు
రార వైళంబ జంగమరాయ యిపుడు. 36

వ. అని పగలం బొగులుచున్నమగువం గనుంగొని సఖీశిఖామణులు దమలో నిట్లనిరి.

గీ. కూళజంగంబు వాలారుగోళ్లనిండ, వలపుమందేమొ చల్లి యిక్కలికి నిట్లు
మరులు గొల్పెను గాఁబోలుమాయగాండ్రు, జోగులను నమ్మవచ్చునె సుదతులార.

గీ. ప్రేతభూములఁ దిరుగుచు భూతకోటి, వెంటఁ జనుదేర వెల్మిడి యొంటిఁ బూసి
తోళ్లు బుసకలు నెమ్ములు బెల్లుదాల్చు, జోగులకు మందుమంత్రముల్ జోలెనుండు.

వ. అని గంగం గనుంగొని. 40

గీ. ఏమె నీ నెమ్మనాన నీ గ్గింతశేశ, వానిఁ దిగనాడి పొఁగలెదు గానిఁబడుచుఁ
బెద్ద లెన్నంగఁ దగిననీబుద్ధి విడిచి, చిడిపిజంగంబు దా నేమిసేసెనొక్కొ. 41

గీ. తల్లిదండ్రులు గులముపెద్దలును మఱియుఁ, దగినచుట్టంబులును విన్నఁ దప్పుకాదె
చిన్నదానవు నీవిట్లు సిగ్గుమాలి, పలుదెఱంగుల నొరలంగఁ బాడియగునె. 42

క. కటకట పిడికెడుకూటికిఁ, గోటికెలఁ బడి బికిర మెత్తుకొని మనిరెడు న
ష్టుటుమాయజంగమునకై, యిటువలెఁ గ్రుశియింపఁదగునె యిందునిభాస్యా. 43

గీ. వద్దు మాయమ్మ యిఁక మంచిబుద్ధిఁగలిగి, దత్తరపుజంగమయ్యపైఁ దలఁపువిడిచి
నెమ్మినుండుము శుభములు నివ్వటిల్లు, జోగు లెచ్చట నాఁడెంపుజోటు లెచట.

సీ. కటకట నాఁకటఁ గ్రస్తి వొందఁగ నేల పసఁబట్టి దోరంబు మెసఁగరాదె
యొడలెల్ల బిగిదప్పి బడలి యుండఁగ నేల యగరుగస్తురిగంధ మలఁదరాదె
సొగసెల్ల విడిచాలి వగలఁ గుందఁగ నేల వెలలేనిరవణము ల్వెట్టరాదె
తలయెల్ల జడగట్టి మలిన మొందఁగ నేల తీరుగాఁ గ్రొమ్ముడి దిద్దరాదె

గీ. గట్టివలిపట్టుపుట్టము ల్గట్టరాదె, చెలఁగి కపురంపుఁదములంబు సేయరాదె
దావిక్రొంబువ్వుసరములఁ దాల్పరాదె, యువిద నీ కిది యేలాటియోజ చెపుమ.

చ. చిలుకలఁ గొట్టెదేమి దరిఁ జేరినబోటులఁ దిట్టెదేమి పె
న్వలపులఁ బొక్కెదేమి తలవంచి మదిం గడుఁ జొక్కెదేమి యా
ర్వుల నిగుడించెదేమి కనుబొమ్మలసారె ముడించెదేమి హా
చిలుకలకొల్కి నీ వెడఁగుచిన్నియ లిన్నియుఁ జెప్పఁ జిత్రముల్. 46

వ. అనిన వారల కాకన్యకామణి యిట్లనియె. 47

క. చెలులార యింతనెగ్గులు, పలుకంగా నేల అచ్చికొమరుని కనయా
చెలువము గలయవ్వలఁదలికి, పలసితి మీతోడ నింక వాదము లేలా. 48

గీ. వినుఁడు నామాట మీరెల్ల వీను లలర, నలినముఖులార నా ప్రాణనాథుఁ డైన
జంగమస్వామిఁ దెచ్చి యొసఁగరాని, మదనవిశిఖార్తి మరలించి మనుపరమ్మ. 49

ఉ. బంగరుపట్టుపుటములు భాసురరత్నవిభూషణంబు లు
ప్పొంగఁగ మీకు నిచ్చి పరిపూర్ణకృపామతి నాదరింతు నా
లింగముతోడు నాపలుకు లెస్సగ నమ్ముఁడు బోటులార యా
జంగమరాజశేఖరుని జయ్యన నిచ్చటఁ దెచ్చి నిల్పుఁడీ. 50

క. ఇవ్విధము గాకయుండిన, నవ్వల నవ్వలఁ దెనంచి యందఱిలోనన్
నవ్వులఁ బెట్టక యూరక, పువ్వారంబోఁడులార పొం డిరువులకున్. 51

మ. కులమెల్లన్ నిరసించి గేలి యిడ నీకోపంబు దీపింప మా
తలిదండ్రుల్ నిలయంబునం దిడక పంతంబారఁ బోఁదోల నీ
చెలికత్తెల్ మఱి మీర లందఱును ఛీఛీ యంచు దూషింప నీ
వలకొని స్నగువానికౌఁగిటను నే వాలంబు గ్రీడించెదన్. 52

వ. అని కనరుగనంబడం బలికిన నలికి చెలికత్తియ లాండోరుల మొగంబులు చూచు
కొనువారును, గుజగుజలం బోవువారును, సలించువారును, నిసడించువారును,
నిదె మిడిమేళం బనువారును నై యుండి యలసి కొంతతడవున కిందుక గమ్మునాని
నిదురింపం దొడంగి రాసమయంబున. 53

క. గంగయుఁ గడిఁదిప్రపలువచె, లంగు ముసుంగిడి కడిందిజాలనమున సా
శృంగారపనికి మెల్లనె, జంగమపుంగవుని వెనుకఁ జనియె నొకర్తె. 54

వ. అట్లు చని వనిం బ్రవేశించి. 55

సీ. కొదుగకగాటంపుఁ బొదరిండ్లదండలఁ గొదకొని సారెకు వెదకి వెదకి
తిన్ననికపురంపుఁదిప్పలచాప్పల నిలుచుచు నందంద నెమకి నెమకి
వలపుగొజ్జఁగిసిటివంతల చెంతల డాసి పర్దెలఁగుల రోసి రోసి
పరువంపుఎలిదాఁకపందిళ్లసందుల సొలయుచు మటిమటిఁ జూచి చూచి
గీ. వలపు లంతంత కుబ్బ నవ్వన్నెకాని
నెందుఁ బొడఁగాననేరక కుంది కుంది
యిందువదన వసితరుబృందములను
ఆశ లడరంగ నిట్లని యడుగఁదొడఁగె. 56

సీ. చిన్నారివగకాఁడు చెన్నార మీవద్ద నిలిచియుండఁడుగదా నిమ్మలార
సింగారములకుప్ప చెలువొప్ప మీదండ మొనసియుండఁడుగదా పనసలార
ముద్దుజంగమతేఁడు మరిమీఱ మీపజ్జ మసలియుండఁడుగదా మావులార
నెఱజాణతలమిన్న సిటార మీచెంత దాఁగియుండఁడుగదా దబ్బలార
గీ. యలరువిలుకానిఁ జెగడుసోయగము గలిగి
కడిఁదిమీచాయనిగ్గులు కడలఁ బర్వ
జగములెల్లను వలయించుజగముగండు
మీకడకు రాఁడు గద ఎలిదాఁకలార. 57

క. ఈ డెన్నరానిసొగసుల, నాడెందము గరఁగఁజేసి నలిఁ బెట్టినయా
పోడశతలమానిక మెపు, డీడ్రా సిసిడ కీడ కేతేరఁడుగా. 58

క. అన్నన్న కడిఁదివగలఁగా, నన్ను న్వలయించి చనుట న్యాయమె వానిం
గన్నారఁ జూపఁగదవే, పొన్నా నీ కెన్నరానిపుణ్యంబుగదే. 59

క. జగమెల్లను వలయింపఁగఁ, దగుసోయగమున వెలుంగుదంటవిరాళిం
బొగలించి చనియె వానిం, బొగడా గనఁజేయునీకుఁ బొగడికవచ్చున్. 60

గీ. తలిరువిల్కానిదాడికి నలికి యులికి, పలువెతలంగుల నినుఁగోరి వలసియున్న
చెలియ నలయింపఁ దగదని తెలిపి వాని, నగుపడఁగఁజేయరే కొమ్మటనఁటులార. 61

వ. అని మఱియును జంగమేశ్వరుం గురించి యిట్లనియె. 62

ఉ. ఏలర యింతవింతచలమేలర నన్ను మనోభవానల
జ్వాలలవేఁడిమిం బొగలఁ జాలర తేజవరాలరా మదిం

జాల దిగుల్దగుల్కొనిరొ జాలముసేయక వేగవచ్చి నా
ప్రాలిఁ గనంబడం గదర ముద్దులజంగమరాయ మ్రొక్కెదన్. 63

ఉ. పొంగుచు నీముఖాంబుజము ప్రొద్దునఁ జూచినవేళ రొట్టిగో
యంగజుఁ డెంతయుం గుపితుఁడై వెనుదీయక యేఁచఁ జొచ్చె న
న్నంగవలం గలంచి యిటురా రెదఁబెట్టెద వేల చాల గి
సంగతిఁ గోరుకొంటిఁ గద జంగమరాయవిలాసభాసురా. 64

గీ. అనుచు వనమెల్లఁ ద్రిమ్మరి యందు నచట, జంగమస్వామిఁ గానక గంగ యలసి
చాల నొప్పారుశాలరసాలసాల, మూలమునఁ గొంగుపఱచి కన్మూసియుండె. 65

క. మరుఁ డపు డిందీవరసర, సిరుహసితోత్పలామ్రశిఖవిశిఖంబుల్
పొరిఁబొరి వెడవింటఁ దొడిగి, కరిగామినిఁ బింజపింజ గాఁడఁగ నేసెన్. 66

క. అటు వేసిన హా యని య, క్కుటిలాలక సొలి తెలిసి కుసుమాస్త్రునిశా
విటమధుకరహంసకుహూ, రటమలయానిలులఁ గినుక ప్రబ్బఁగఁ బలికెన్. 67

గీ. పార్వతీశంకరులమీఁదఁ బఱచి మున్ను, బన్నమందిన సుద్దిలోపలను మఱచి
యిపుడు నామీఁదఁ దొడిగెద విక్షుచాప, మింక నీవేమియయ్యెదో యెఱుఁగరాదు.

క. సోమా నీవును నేనును, గామాంతకుశిరముమీఁదఁ గలసి మెలసి మున్
క్షేమమున నుందు మిప్పుడు, నామీఁద న్వేఁడిచూప నాయమె నీకున్. 69

సీ. మరుని శంభునికంటిమంట మ్రింగెడునాఁడు తాతి మీ రేబొక్కఁ దూఁతినారు
దర్పకుఁ డభవుచే దగ్ధుఁ డయ్యెడునాఁడు కలఁగి మీ రేయేటఁ గలసినారు
నలరాజు మారునిచే నిలిగిపోయిననాఁడు సురిగి మీ రేకోనఁ జొచ్చినారు
మదనుఁ డీశ్వరునిచే మడిసి పోయిననాఁడు పారి మీ రేతిప్పఁ బట్టినారు

గీ. వాఁడు గ్రమ్మర జీవించి వచ్చినపుడు
సిగ్గులే కిట్లు వెంబడిఁ జేరినారు
మధుపచక్రాంగపరభృతమలయపవను
లార గణుతింపఁదరమె మీచేర మిపుడు. 70

వ. అని యనివారితానంగసంతాపాటోపంబునం బొరలుచుండె నంత. 71

గీ. అత్తగృహమున నక్కడ నసుఁగుచెలులు, త్రుళ్లిపడి లేచి సెజ్జయు నెల్లచోట్లు
వెదకి గంగను గానక వెఱఁగుమీఱ, వరుస నందఱు శృంగారవనము సొచ్చి. 72

సీ. కందర్పశరబాధఁ గుందుచు నందంద శివశివా యని సద్దు సేయుదానిఁ
బొగలుచు గడితంపుబుడిబుడిచేఁడికన్నీటిజాల్ కొనగోర మీటుదాని
నెందు నక్కడువిన్నఁ బొందుగాఁ జెవియొగ్గి పొంచి నల్గడ లాలకించుదానిఁ
బొరిఁబొరి నిలమీఁద బొరలుచు లేచుచు నుసురంచు నిట్టూర్పు లుచ్చుదానిఁ

గీ. గన్నకపురంపుబలుదుమారమ్ము చిమ్మి, క్రమ్ముకొని వీచుచలినాతెమ్మెరలకు
వడలి యొడరార గడగడవడఁకుదానిఁ, జిన్నికన్నియఁ గాంచి రాచిగురుఁబోండ్లు.

గీ. కాంచి మెల్లన దరి కరుదెంచి లోని, జడుపుదీరంగఁ బుప్పొడిఁ దడిసి పైచి
మెదవుగపురంపుబూఁది నెన్నుదుటఁ బెట్టి, యిందుబింబానలు దాని కిట్టు నిలరి.

ఉ. అమ్మక చెల్ల నీ విటుగయాళితనమ్మున మమ్ముఁ బిల్వకే
యుమ్మర మైనవేదనల మున్గుచు నీనడురేయిఁ గోనకున్
నెమ్మది నొంటి రాఁదగునె నీమదిలో నసుకేల లేదె హా
కొమ్మ వచింపఁ జిత్రము లగుంగద నీదుకడిందిచందముల్. 75

క. చిలుకలు గొరువంకలు గో, యిల లంచలు నెమలిగములు నెడపక యొప్పుదుర్
గొలగొలలాడుచు విరహుల, సిలువఁగ నిచ్చునె వనంబు నీకుం గొఱయే. 76

గీ. కొసరి యిట్టి పుప్పొడి కేలఁగొనుచు నొక్క
యొడను గాలూనఁ గందదు బడి చరించు
జోగి జంగాల కిరవైనచోటు గదవె
పడఁతి యిఁక వానిపై సాస విడిచిరమ్ము. 77

గీ. అమ్మ నీయింట సకలభాగ్యములు గలవు, దండ్రి యందఱిలో నెన్నఁదగినధనికుఁ
డింకఁ దగుచోటఁ గల్యాణ మెలమిఁ జేయుఁ, పద్దు రావమ్మ యింటికి బుద్ధి గలిగి.

వ. అని యూరడించి నెచ్చెలు లచ్చేడియ నింటికిం దోడ్కొనితెచ్చి యిష్టగోష్ఠి
ప్రకారంబులఁ బ్రొద్దుగడపుచుండి రంత. 79

ఆ. వేగుఁజుక్క వొడిచె విడుపక తామ్రచూడఁబు లఱచె నిరులడఁబు మాసెఁ
దూర్పు దెల్లవారెఁ దోయజమిత్రుండు, పొడవుగొండమీఁదఁ బొలుపుచూపె. 80

ఉ. అప్పుడు బోటినెచ్చెలులు వాళిని దాసకులాగ్రగణ్యుఁడై
యొప్పెడుశంఖదేవుకడ నొయ్యనఁ జేరి కుమారిచందముల్
దప్పక చొప్పడం దెలిపి తా రట నేఁగిన నాతఁ డార్మిలో
ముప్పిరిగొన్నయంగదల మున్గుచు నేమియుఁ దోఁచకుండినన్. 81

గీ. కొంతతడవు విచారించి కూఁతుఁ బిలువఁ, బంచి కూర్చుండ నిడి బుజ్జగించి యొడలు
దడవి ముద్దాడి కొండొకడవునకుఁగు,మారికావణిఁ గాంచి ప్రేమమునఁ బలికె.

క. అమ్మా నీతలఁ చేమియు, నమ్మతి గాకున్న దిపుడు స్వాంతంబునకే
నిమ్మాట విని కలంగుదు, రమ్మని పిలిపించినాఁడ రయమున నిన్నున్. 83

గీ. తల్లి నీ వేమిగోరినఁ దగిలి సేతుఁ, గాని యిక్కానిపని సేయఁ గాదు సుమ్ము
శేరి మఱి యొద్దియైనఁ గాంక్షింపఁ బోక, చిడిపిజంగమువానిఁ గాంక్షింపఁ దగునె.

క. కులమునఁ గలపెద్దలు విని, వెలిపెట్టినఁ గూడి పొత్తు విడినాడిన నా
తలవంపు లయ్యెడుంగద, చెలియా యీలాటిబుద్ధి చెల్లునె నీకున్. 85

క. కులమును రూపంబును గల, చెలువుని రప్పించి పెండ్లిసేసెద నీకున్
జలజాక్షి గానిబుద్ధులు, వల దిఁక నామాట వినుము వాలాయముగన్. 86

వ. అనినం దండ్రికి గంగ యిట్లనియె. 87

ఉ. పొంగుచు మూఁడులోకములఁ బూనికతో విహరించి పాపముల్
భంగ మొనర్చుచు న్భువనపావని నా విలసిల్లుజాహ్నవీ
గంగను గాని నే మనుజకన్యను గాను నిజం బటెండునన్
జంగమవాఁడు గాఁ డల భుజంగమురాజకలాపుఁ డారయన్. 88

గీ. తండ్రి యిమ్మాటఁ గొంతచిత్తమున నీ వెఱింగినది గాక యూరక తిచ్చపడక
యతనిరప్పించి వెస వివాహం బొనర్చు, నిఖిలవాంఛాఫలంబులు నీకుఁ గలుగు.

క. ఇటువలెఁ గాకుండిన నా, నిటలాక్షునిపాద మాన నీయాన మఱిం
తటిఖలవంతుని నైనను, గటకట నే నింక నొరుని గాంక్షింపుదునే. 90

వ. అనిన సంతసిల్లి శంఖదేవుండు వెండియుఁ గూఁతున కిట్లనియె. 91

గీ. అమ్మ యిమ్మాట నిక్కువం బయ్యెనేని
నతఁడు నిజమూర్తిఁ జూపించి యఖిలదివిజ
వర్గములఁగూడి యింటికి వచ్చెనేని
ప్రేమ ద్వైవార నే నిన్నుఁ బెండ్లిసేతు. 92

క. విను మూరక నిన్నొసఁగిన, జనులందఱు నవ్వఁ గులముసాములు నన్నుం
గనుఁగొని యెగ్గులు వల్కరె, వనితా నీ వెఱుఁగనట్టివల నిఁకఁ గలదే. 93

ఆ. అనిన సంతసిల్లి యప్పుడు గంగాభ, వాని యభవు నాత్మలోనఁ దలఁచి
కరయుగంబు మోడ్చి స్థిరభక్తి ద్వైవార, వినయసరణి నిట్టు లనుచుఁ బలికె. 94

సీ. సకలలోకారాధ్య సర్వజ్ఞ సర్వేశ గిరిసుతాప్రాణేశ దురితనాశ
భూతభావన పరంజ్యోతిస్స్వరూప మహాదేవ శంకర హరమహేశ
జగదవనాధార నిగమాంతసంచార ఫాలలోచన భర్గ నీలకంఠ
నందివాహన భృంగినాట్యప్రమోద గీర్వాణసంస్తుత్య పురాణపురుష

గీ. నాదబిందుకళామయ వేదవేద్య, చక్రధర బాణభక్తరక్షాధురీణ
నామనోనాథ కైలాసనగనివాస, వేడ్క నవధారుదేవ నావిన్నపంబు. 95

గీ. దేవ మాతండ్రి యగుశంఖదేవుఁ డిప్డు, నాకు నీకును బెండ్లి యొనర్పఁ గోరి
తివురుచున్నాఁడు బ్రహ్మాదిదివిజవరులు, దవిలి గొలువంగ వేవేగఁ దరలిరమ్మ. 96

గీ. నీకు నామీఁదఁ బ్రేమంబు నెరయఁ గల్గె, నేని నే నీకుఁ బ్రియురాలనేని యిపుడె
పేర్మి నైవార జాలారివిభుని ప్రోల, నిలిచి నామాట సత్యంబు నెరపవయ్య. 97

వ. అని గంగ ప్రార్థింపుచున్న సమయంబున. 98

సీ. హరియు బ్రహ్మయుఁ బురందరముఖ్యదిక్పతుల్ గవిసుధాకరముఖగ్రహపతులును
సనకాదియోగికుంజరులు వశిష్ఠాత్రిమైత్రావరుణిముఖ్యమౌనివరులు
వీరభద్రకుమారభైరవభృంగిరిటాదిప్రమథనాథు లప్సరసలు
గరుడకిన్నరయక్షగంధర్వఖచరగుహ్యకనాగసిద్ధవిద్యాధరులును

గీ. బలసి కొలువంగ ఘనవైభవముతోడ, నందికేశ్వరు నెక్కి యానందలీల
సకలలోకాధిపతి యైనసాంబశివుఁడు, దాసకులమౌళి ప్రోలఁ బ్రత్యక్షమయ్యె. 99

వ. అట్లు సాక్షాత్కరించిన దాక్షాయణీవల్లభుం బొడఁగాంచి పులకితాశేషావయవుం
డును, నిర్భరానందరసోత్ఫుల్లనేత్రుండును, విస్మయాకులస్వాంతుండును నగుచు
దాసకులశ్రేష్ఠుండు సాష్టాంగదండప్రణామంబులు గావించి బహుప్రకారంబుల
వినుతించి కృతాంజలి యై యిట్లనియె. 100

గీ. ఆభవ నాభాగ్యమహిమ శక్యంబె పొగడ, హరిపురందరకమలాసనాదులకును
గనఁబడగరానినిన్ను నేఁ గంటి నిపుడు, పావనం బయ్యె నహహ నావంగడంబు.

గీ. నీచకులయింటి కిప్పుడు నీవు వచ్చి, యొనరఁ గన్యార్థి వై నిల్చియున్నవాఁడ
వేతెలంగున నిన్ను సంప్రీతుఁ జేసి, యనుపఁ గలవాఁడనయ్య చంద్రోత్తమాంగ.

వ. అని విన్నవించి యొక్క దివ్యమణిమయమందిరంబున విడియించి, సకలబుధబాంధ
వామాత్యపురోహితసుహృజ్జనంబుల రావించి, శుభముహూర్తంబు నిర్ణయించి,
నిజగృహాదికం బలంకరించి తదనంతరంబున. 108

సీ. శుభతూర్యనినదంబు లభినవస్థితి మ్రోయఁ గరదీపికాసముత్కరము వెలుఁగ
ద్విజసతీమణులు ముత్తైపుసేసఁబ్రాల్ సల్ల నుర్వీసురేంద్రు లాశీర్వదింప
గణికానికాయ మగ్గలికనృత్యంబాడ వనజాతముఖులు నివాళు లొసఁగ
వందిమాగధులు కైవారంబు లొనరింప గాయకుల్ గానవైఖరులు నెరప

గీ. మంగళద్రవ్యములఁ గొంచు మఱియుఁ బుణ్య
కాంత లరుదేర నత్యంతకౌతుకమున
సకలబుధబాంధవాశ్రితసహితుఁ డగుచు
భవు నెదుర్కొనెఁ గైవర్తపరిబృఢుండు. 104

వ. అప్పుడు మహాదేవుండు దివ్యదుందుభిధ్వానంబులును, గంధర్వకిన్నరగానంబులును,
రంభోర్వశీప్రముఖాప్సరస్సరోజాస్యాలాస్యవధానంబులును, చండీశ్వరప్రపఠిత

గద్యపద్యవిధానంబులును, దివిజర్షభప్రవర్షితదేవతరుప్రసూనంబులును, దేవవిమా
నంబులును, నిరంతరమహోత్సవలీలాముహూర్తనర్తిప్రమథభటసంతానంబులును,
బృందారకసుందరీసందోహ పరివేష్టితచిత్రమణివితానంబులును, ననూనంబులై
చెలంగ నందికేశ్వరారూఢుండై, యభినవవైభవంబున శంఖదేవునగరు బ్రవేశించి,
యచ్చట వాహనంబు డిగ్గి, వివాహమంటపాభ్యంతరంబుసొచ్చి, సముచిత
పీఠాగ్రంబున సుఖాసీనుండై యున్నసమయంబున. 105

ఉ. అంగన లొక్కకొందఱు ప్రయత్నముతోడ నలంకరించి యు
త్తుంగవివాహవేదికి వధూమణిఁ దోడ్కొని తెచ్చి వేడ్కను
బొంగుచు నున్నయాచకులు భూసురముఖ్యులు నప్పురాంతకుం
గంగను బెండ్లిపీట నిడి కంకణముల్ దగఁ గట్టి రంతటన్. 106

గీ. శంఖదేవుండు దేవతాసార్వభౌముఁ
డగుమహాదేవునకుఁ బ్రియం బలరఁ గాళ్లు
గడిగి తనముద్దుబిడ్డను గంగ నపుడు
ధారవోసె నిలింపబృందములు పొగడ. 107

వ. అప్పుడు. 108

సీ. సిరియును వాణియుఁ జెలఁగి సేసలఁ జల్ల గురుఁ డొజ్జయై లగ్న మరసి తెలుప
హరియు బ్రహ్మయుఁ బెద్దలై పనుల్ సమకూర్ప శ్రుతివాక్యములు వసిష్ఠుఁడు పఠింప
శచియు నరుంధతీసతి నివాళు లొసంగ రంభోర్వసులు వింత రవళి నాడఁ
దుంబురునారదుల్ దొడరి గానము సేయ దేవదుందుభులు మేల్రీవి మెఱయ

గీ. హర్షమున విశ్వకర్మ దా నంది యిచ్చు, కనకమంగళసూత్రంబు గంగయురతఁ
గట్టి శుభమొందె నసమానగరిమ మెఱయ, సకలభువనాధిపతి యైనశంకరుండు.

గీ. హరునితలన్ గంగయు న, త్తరుణిశిరంబున హరుండు దమిమీఱఁగ నా
విరిముత్తెపుఁదలఁబ్రా ల్వోసిరి చిఱునగవులు దలిర్ప శివకరలీలన్. 110

వ. అట్లు విధ్యుక్తప్రకారంబున వివాహం బొనరించి, కంకణబంధంబు వెడలించి యు
న్నంత నొక్కనాఁ డొక్కశుభముహూర్తంబున. 111

సీ. ఘనసారహిమనీరగంధసారమసారమృగనాభికామోదమేదురంబు
మణిమయపర్యంకమంజూషికాసాలభంజికాపుంజవిభ్రాజితంబు
తపనీయముక్తావితానకళావికావ్యజనదర్పణచామరావృతంబు
కాలాగరుదశాంకకాళికసామ్రాణికాధూపవాసనాగంధిలంబు

గీ. వీటికాపేటికాజాలవిలసితంబు, కజ్జలకరండమండలాఖండరత్న
దీపసంతానదీపితోద్దీపితంబు, నైనయొకకేళికాగృహాభ్యంతరమున. 112

క. మదనవిభంజనుఁ డతిస, మ్మదహృదయాంబురుహుఁ డగుచు మహిలామణికై
యెదురెదురు చూచుచుండఁగ, మదవతు లాకకొండ రపు డమంద ప్రేమన్. 113

గీ. బాలికామణిఁ గైసేసి పడకటింటి, కెలమితోఁ దోడుకొని చని యిందుమౌళి
యొద్దఁ గదియించి తమ్ములం బొసఁగఁజేసి, చనిరి సన్నకసన్న నాకంబుఁ దపుడు.

గీ. చిగురుఁబోఁడిని సెజ్జపైఁ దిగిచి బుజ్జ
గించి కౌఁగిటఁ జెనచి కోర్కులు దలిర్పఁ
గామశాస్త్రోక్తనియతి నక్కంజముఖిని
రతులఁ గరఁగించి సుఖలీలఁ గ్రాలుచుండె. 115

వ. అట్లు నవోఢాసంగమసౌఖ్యానుభవలీలావైభవంబునం జెలంగుచుఁ, గొన్ని వాసరంబు లచటనుండి, యంతట నొక్కనాఁడు యథాస్థానంబునకు వేంచేయ నుద్యోగించి, మహాదేవుండు శంభుదేవున కత్తెఱం గెఱింగించిన నతం డిట్లని విన్నవించె.

క. దేవా నాకుల మెల్లను, పావనమై వెలసె భక్తపాలన విద్యా
ప్రావీణ్యం బేర్పడఁగా, నీ విచ్చటి కరుగుదెంచి నిలుచుటకతనన్. 117

గీ. దేవ మాయింట నెప్పుడు నీవు నిలిచి, యుండవలె నను కోర్కె లో నుండు నాకు
వెలికి నిమ్మాట మీతోడ విన్నవింప, నింక మీచిత్త మెట్టిదో యెఱుఁగనేర. 118

క. మా కిట నీ వల్లుఁడవై, ప్రాకటగతి నిలిచియున్న భాగ్యంబునకున్
లోకు లెఱుంగఁగ నన్నుం, జేకొని ధన్యునిగఁ జేయు శీతకరమకుటా. 119

ఆ. అనిన మెచ్చి శంభుఁ డటు లేనిదివ్యజ, లాపహారలింగరూపి నగుచు
నీగృహమున నుందు నిశ్చలభక్తితో, నన్ను గొలుచుచుండు వసువిచార. 120

వ. అని యతండు గోరినట్లనె కృపఁజేసి మన్నించి యతని నచ్చట నుండ నియమించి మహోత్సాహంబున. 121

గీ. అభవుఁ డప్పుడు దివ్యదుందుభులు మొరయఁ
బ్రమథవరులును దివిజులు బలసి కొలువ
గంగతోఁగూడి వృషరాజగమనుఁ డగుచు
లీల వేంచేసెఁ గైలాసశైలమునకు. 122

ఉ. అంతకమున్న నారదమహామునివర్యుఁడు వెండికొండ కే
కాంతముగాఁగ నేఁగి గిరికన్యక గన్గొని యంబ శూలి దా
నంతసమొప్ప గంగ యనుబాలికనిన్నియఁ బెండ్లియాడి నీ
చెంతకు వచ్చుచుండె నిదె చెప్పితి నీకు సవిస్తరంబుగన్. 123

క. అని దివిజమునివరేణ్యుఁడు, వినిపించి యథేచ్ఛ జనిన విస్మయ మొదవన్
మనమున హిమవద్భూధర, తనయ దిగుల్ పూని తద్దఁ దలఁకుచు నుండెన్. 124

సీ. అంతట శంకరుఁ డఖిలామరుల యథాస్థానంబులకుఁ బంచి సరభసముగ
గౌరికి వెలిచి యాగంగను జడలలో నిడుకొని నగరున కేఁగుటయును
గౌరకౌరతోడ నక్కుధరేంద్రనందన తలుపులు బంధించి చల మెలర్ప
మీనాంకదమనుని లోనికి రాకుండ నతికఠినోక్తుల నాడుచున్న
గీ. మదిఁ గలంగి పురారి యమ్మధురవాణి, కిట్టు లని పల్కె నహహ నీ కిట్టికినుక
యేల నామీఁదఁ బొడమె నే నేమితప్పు, నేసితి వచింపఁగదవె నాచెంత నిపుడు.

క. భక్తపరాధీనుఁడ నే, భక్తుల నరయంగఁ గోరి ప్రతిదివసము నా
సక్తిని దిరుగుచు నుండుదు, వ్యక్తావ్యక్తుండ నగుచు వనజాతముఖీ. 126

వ. కావున నాకుం దప్పుగా విచారించి కవాటబంధనం బొనరించు టుచితంబె
యనిన నతనికి భవాని యిట్లనియె. 127

గీ. ఎచటి కేగితి విందాఁక నెచట నుంటి, వెవ్వఁడవు నీవు నీ శీలం గెఱుంగఁ
గ్రొత్తపెండిలికొడుకులాగునఁ గడింది, సొగసు గైకొనియున్నావు చూడ నిపుడు.

గీ. తివిరి కామాంధకారివై తిరుగుప్రోడ, వేమి నీవాడ యింతయు నెఱుఁగరాదు
తెలియఁజెప్పు మటన్న నద్దేవితోడ, నిందురేఖాశిఖామణి యిట్టులనియె. 129

క. పర్వేందువదన విను మే, సర్వజ్ఞుఁడ నహహ మేలు సర్వజ్ఞునిపై
నుర్విని జను లెవ్వారు న, ఖర్వమతిం దలఁగి పోవుగద పరికింపన్. 130

గీ. నీలకంఠుండ నే హరినీలవేణి, నీచెలిమిఁ గోరుకొని వచ్చి నిలిచినాఁడ
నార మే ల్నీలకంఠుఁడ వైతి వేని, కేక లిడుకొంచు వేగంబె గిరికిఁ జనుము. 131

క. క్రీడాకిరాతుఁడను నేఁ, జేడియ యటులైన నీవు జింకలు పులులుం
గ్రోడంబులు గలయడవికిఁ, బోడిమితో వేటలాడఁ బొమ్మా నెమ్మిన్. 132

సీ. అబల నేఁ బశుపతి నహహ నీ వట్లైన నాలమందకు నంకె లడరఁ జనుము
స్థాణుఁడ నేను గంజాతాక్షి యబ్బబ్బ మోడు మాటాడుట చూడ మెంతుఁ
బురసంహరుఁడ నేను బోలఁతి నీ వట్లైన మాపేట నుండక మరలి పొమ్ము
పన్నగధరుఁడను బడఁతి నే నట్లైనఁ బడిగె లెత్తుచు నూళ్లఁ బడి తిరుగుము
గీ. భూతనాథుఁడ నేను బూఁబోఁడి యట్టు, లేని నలప్రేతభూముల కేగు మిపుడె
కుటిలకుంతల నే మహానటుఁడ నట్టు, లైనఁ బ్రభువుల కడ కేఁగి యాడు మెలమి.

క. చిగురాకుఁబోఁడి విను మే, నగవానుఁడ నట్టులొద్ధవినగ నెక్కలతో
గగనమున కెగసి చెట్లకు, జగతిస్థితి నిలువఁబోక చనుమా వేగన్. 134

గీ. విను విరూపాక్షుఁ డను నేను వనజవదన, యహహ బుధులు విరూపాక్షుఁడైనవానిఁ
జూడరాదనిరటుచుగ నాడుచుంద్రు, తొలఁగి పెంచేయు మిఁకఁ బెక్కుపలుకులేల.

గీ. అనుచుఁ దానాడుమాటలకగజనూజ, పొసఁగఁగల్పించియుత్తరంబొసఁగుటయును
దలఁచి యాపూర్ణసహోరధామముఖికిఁ, గాలకంఠుండు నమ్మికగా వచించె. 136

గీ. తెలుప నే నేమి పాపంబు నెఱుఁగ నీవు, పట్టితప్పులు నామీఁదఁ గట్టి యిట్లు
గలఁక నొందింపనేల యాగ్రహము మాని,వినుము నామాట యొక్కటి వీనులలర.

సీ. వనఁబోఁడి నామాట నమ్మకుంటివి వేనిఁ జెనకి బెబ్బులివాఁతఁ జెయ్యిడియెద
గట్టిగాఁ బెనుబాముఁ బట్టి యాడించెద విషమైన మ్రింగెద వెఱపులేక
కొదుగక వడిఁ బెద్ద గుడి సాచ్చి నిలిచెద నవవీల గోపదం బాటుకొనెద
నంకిలి లేకుండ నగ్గి ధరించెదఁ బట్టుగా ద్విజరాజు ముట్టుకొనెద

గీ. మఱియు నే బాసయైన నేనుమునఁ జేతుఁ, గావ నింక నిలంపులో మాని మాని
శిరోమణి నన్ను మన్నింపు మిప్పు, డెలమిలోడుకఁ గదియించి యేలుకొనుము.

గీ. అనిన నంచిక యొక్కింత యాత్మ నలరి, యతారసికిట్టిబాసలు నచ్చిచ్చుఁ
బలుకులేటికి రమ్మని తలుపుదీసి, పిలుచుటయు నేఁగి యతఁ డొద్ద నిలుచుటయును.

గీ. ఆలేనిసంభోగచిహ్నంబు లరసి చూచి, పార్వతీదేవి యిట్లనిపల్కె నహహ
యిప్పుడే నేమి పాపంబు నెఱుఁగనంటి,వెచటి వీచిన్నెలో నాకు నెఱుఁగఁ జెప్పుమ.

క. పసుపును గుంకుమగంధము, వసనంబులు నీదు మేన నట్టునదలి యే
బిసరుహముఖి యంటించెనొ, కసరక నాతోడ నిపుడు గట్టిగఁ జెప్పుమా. 141

వ. అనిన భవుం డిట్లనియె. 142

క. విను మానిని జనులందఱు, వెనుకయ్యను బూజసేయ వెస నాలేదు నక్
చెనఁగి కవుంగిటఁ బొదవినఁ, దనువున నవి యంటుకొనియెఁ దప్పే నాకున్.

గీ. కాలకంధర నీమోవిగంటు లేమి, కారణంబునఁ బొడవె నా గౌరి వినుము
మరునితోడ నెదిర్చి సంగర మొనర్చు, రతిని గోపించి కీరంబు గఱచెఁ జుమ్ము.

క. హాటకగిరిధర నీమెయిఁ, గాటుక యంటిన దదేమికారణ మబలా
కాటుక కాంచికలత్తుక, గాటపుగరళప్రభావికాసము సుమ్మీ.

క. మే లెంతటి నెఱజాణవొ, బాళిగ దత్తురములాడి వంచింపదవో
బాలేందుజూట నీమెయిఁ, బూ యంటుకయున్న వేల పొంకగ చెప్పుమా. 146

గీ. భామ విను మన్న శ్వేతుఁ డన్న భక్తవరుఁడు, వెలవెలందికిఁ బూల్గాంచువెడలు నెడల
గొన్ని మహిమీఁద వ్రాలినఁ గోరి వాఁడు, నాకు నర్పింప నవియుంటి నాటుకొనియె.

క. పన్నగరాజాంగద నీ, కన్నుల కెఱుపేలగలిగె గారికథ క్షుల్
ని న్నర్ధరాత్రివఱకు, నన్ను జ్ఞాగరణ మునిచినం బొసఁగె నిటుల్. 148

గీ. అంచు నిరువురు నిటు భాషించుకతిని, నిలకంఠుండు మోహంబు నిలుపలేక

సర్వమంగళచరణకంజములమీఁద, వ్రాలెనన్నుద్ధరింపవే వనిత యనుచు 149

క. వ్రాలినఁ గనుఁగొని గిరిసుత, మేలహహా జాణ వగుదు మెచ్చితి నిన్నున్
లే లెమ్మనుచుఁ గవుంగిటఁ, గీలించి విభుని మనోజకేళిం దేర్చెన్. 150

వ. అట్లుమామహేశ్వరు లన్యోన్యానురాగంబు లినుమడింప నఖండమహావైభవంబు
నఁ బ్రమోదింపుచుండి యొక్కనాఁడు. 151

క. వేడబ మొప్పఁగ నెత్తం, బాడుచు నున్నంత గిరిజయాటకు లోనై
యోడి శివుఁ డూరకుండినఁ, గ్రీడామోదమున గౌరి కిలకిల నవ్వెన్. 152

వ. అప్పు డమ్మహాదేవియౌద్ధత్యంబు సహింపలేక శివజటాగ్రంబున గంగ తొంగి
చూచిన దానిం గనుంగొని భవాని శంకరుని మొగంబు చూచి యిట్లనియె. 153

గీ. ఏమి పాపం బొకింత నే నెఱుఁగనంటి, వహహా నీకెంజడలలోన నడఁగి తొంగి
తొంగి చూచుచు నున్న దేధూర్తసతియొ, దాని చందంబు తెలుపుమా తడయకిపుడు.

క. మును దారుకాననంబున, మునిదారల భ్రమలఁ బెట్టి మోహింపఁగఁ జే
సిన మేటివన్నెకాఁడవు, నినుఁ జెప్పఁగ నేల యింక నేఁడు నృపాంకా. 155

క. భిల్లాణరాజకుమారివి, యిల్లాలై కడిఁది హొయల నింపొందినయా
చెల్లాంబం గామించిన, బల్లిదుఁడవు నీ హొరంగు పలుకం దరమే. 156

గీ. సురలు నసురులు నమృతంబు సరుదుకొనఁగ, లేక పోరాడుచోఁ జక్రిలీల నొక్క
నెలఁతరూపై పంచి యిడుచున్న నీవు దాని, వెంటఁబడి పర్వ లెత్తవె వేడబమున. 157

158
వ. అని మఱియు నిట్లనియె.

ఉ. అక్కట నీవు నన్నిటుల నారడిఁ బెట్టి కలంపఁ జూచుటల్
నిక్కముగా మదిం దెలియనేరక యూరక మోసపోతి నిం
కెక్కడి సత్యశౌచములు హీనకులంబు వెలందిఁ బెండ్లియై
డక్కగ నెత్తిఁ బెట్టుకొని టక్కులు వల్కెద వేమి చెప్పుదున్. 159

గీ. తివిరి నామీఁద నొక్కతె దెచ్చి యిపుడు, లేదు లేదని బొంకపల్కెద వయారి
దానిఁ గ్రిందికి దించి నాదటిని నిల్పి, మాటలాడించుమా యింక మఱుగు లేల. 160

క. తగులమి యొకచోఁ జక్కరి, వగలొకచోఁ బెరయఁ జెలులు వంచింతురు గ
ట్టిగ నెట్టి బాసచేసిన, మగవారిని నమ్మరాదు మాట లిఁకేలా. 161

162
వ. అని పలుకుచున్న సమయంబునన.

క. నిగిడెడు కోరకోరలోడన్, మొగ మించుక చేవురింపఁ బోణిమి నబ్రం
బుగ నగభవను నిగడితేఁ ప్రు, నిగలోపలనుండి గంగ చివ్వున నటితెన్. 163

వ. అప్పుడు భవాని దానిం గనుంగొని యిట్లనియె. 164

క. ఎక్కడిదాన వె నీ విటు, లక్కజముగ నాహృదీశునౌదలపైఁ బెం
పెక్కఁగ వసించి యిప్పుడు, చిక్కన నుతికితివి బుద్ధి చెప్పెదఁ జుమ్మా. 165

క. నీ వెక్కడ నే నెక్కడ, భావజహరుఁ డెచట నోసి పరఁగంగ నీకున్
గావర ముడిగి కటాలున, వేవేగ మదాలయంబు వెలువడి పొమ్మా. 166

క. పోకుంటి వేని నిన్నుఁగ, రాకాసులవంటి ప్రమథరాజోత్తములన్
దీకొలిపి ప్రోలుఁ వెడలఁగ, నూకింతుఁ జుమీ చలంబు నూలుకొనంగన్. 167

వ. అనినం బార్వతీదేవికి భాగీరథి యిట్లనియె. 168

గీ. అక్కరో యిట్టిమాటల నాడఁ జెల్ల, నీవు శంభునిఁ గోరి ము న్నేవిధమున
వచ్చి చేకొనియున్నావొ వాలెముగను, నేను నటువలె వచ్చినదానఁ జువ్వె. 169

క. చిగురాకుఁబోఁడ్లకెల్లను, మగఁ డెమారగను మేటిమక్కువతోడన్
నగమేన నిల్పుకొన్నను, సిగలో నిడుకొన్నఁ జెల్లుఁగదమ్మా. 170

వ. అనిన భవాని దాని కిట్లనియె. 171

క. మే లహహా యెంతటిగ, య్యాలివై చేరినటులుండ కటిచెదవు కడుం
గూలికి వచ్చినయాతఁడు, పాలికిఁ బట్టిన క్రియ న్విపర్యాసముగన్. 172

ఆ. అడుగు నిలుపనీక నడికొట్టుచూపుచు, నింగిమట్టి మిగులఁ బొంగ దేమి
గట్టివారినంబు గనఁబడనా వె నీ, నిలువు నీరుగాను నీచురాల. 173

వ. అనిన గంగ యిట్లనియె. 174

ఆ. పెద్దదాన ననుచుఁ బెళపెళనార్చుచు, జగము లెల్ల మ్రింగఁజాలునట్టి
సత్త్వరూపు పూని జడిపింపవచ్చెదు, కినుక నిగుడ నీవు గిరితనూజ. 175

వ. అనిన హైమవతి యిట్లనియె. 176

గీ. నిచ్చనిచ్చలుఁ బంకంబు నిక్వెట్టిల్లఁ, గోరి మితిలేనిజలచరకోట్లలోన
నడచుకొనియుండు చెనటు నయాకె నీవు, నన్ను నెదిరింప నెట్టిదానవె కుటారి. 177

ఆ. వక్రగతులచేత వాలెంబుఁ బెక్కుత్రో, వల వెలుంగుచుండి కలఁక నిగుడఁ
దూఱి మొరసెదేమి దుష్కీర్తిఁ బొడవి నీ, వ్రకుటు శైలు గాను పలుపదాన. 178

క. అనిన జాహ్నవి గిరిసుతఁ, గనుఁగొని యిట్లనియె నీవు ఘనరాలవె మేల్
మును చండికవై యొకకా, లెనపోతును జంపి దానిపిలలసతిఁ గావవె. 179

గీ. సకియ యూరూర దేశదేశములఁ బెద్ద, సత్తినై నిల్చి కూళ్లను కాళములును
గొల్ల గొరియలు గుగ్గిళ్లు కుడుము లట్లు, దనివిసన మెక్కు కడుపుబద్దరివి గదవె.

వ. అనిన నంబిక యిట్లనియె. 181

గీ. ఓసి గయ్యాళి నీ కింతరోస మేల, చెడుగుజాలారివానింటఁ బొడమి బిట్టు
చేప జెల్లలు దిని మేను చెందకున్న, పరికెలవు నీవు నాలోన సరియె చెప్పుము.
వ. అనిన భాగీరథి యిట్లనియె. 183
గీ. అప్పరో యింక నీగుట్టు చెప్పనేల, కల్లు గంజాయి నంజును నెల్ల ప్రొద్దు
బాలిగాఁ దిను కడజాతివానియింటఁ, బుట్టితివొ లేదొ చెప్పుమా గట్టిగాను. 184
వ. అని యిత్తెఱంగున నిరువురు వాదింపుచున్న సమయంబునఁ గాత్యాయనీదేవి మహా
దేవుని మొగంబు సూచి యిట్లనియె. 185
గీ. అకట నామీఁద నీవిపుడొక తెఁదెచ్చి, వాద మొదవించి యెఱుఁగనివానిఁబోలెఁ
జూచుచున్నాఁడ వింక నీచొప్పు దెలిసె, నంచుఁగోపించి చనుచున్న నళికి వారఁడు.
గీ. వనితపదపద్మములమీఁద వ్రాలి నేను, దప్పసేసితి లోఁగొమ్ము దయ దలిర్ప
నిందుముఖి యింక నెలఁతుక లెందరున్న, నీవు పట్టంపుదేవివి గావె చెప్పుమ. 187
వ. అని బుజ్జగించి గాఢాలింగనంబు గావించి గంగచేత భవానికి మ్రొక్కించి
వారిద్దఱిం గనుంగొని యిట్లనియె. 188
ఆ. ఒక్కచోటఁ బుట్టి యొక్కనిఁ జెంది మీ, లోన మీకు వైరమూని యిట్లు
పోరొనర్పనేల పొలఁతుకలార మీ, రొద్దిమీఱఁ గూడియుండుఁ డింక. 189
క. అని నగసుత నర్ధాంగం, బున జాహ్నవి నుత్తమాంగమున నిడి కమలా
సనముఖ్యులు గొలువఁగ శివుఁ, డెనయొదవసితివి జగము లేలుచు నుండెన్. 190
సీ. గడితంపుముమ్మొన్నెకడిఁది సుప్పటియును బసమీఱుబంగారుపట్టుచేల
రుచిరాభినవచ రురుద్రాక్షమాలికల్ మురువైనమురుమంజిముత్తెసరులు
భువనాభిరామవిభూత్యంగరాగంబు సారకాశ్మీరపటీరచర్చ
భూరిశోభాకీర్ణభుజగభూషణములు మణిమయతపనీయమండనములు
గీ. పాండురారుణవర్ణవిభ్రాజమాన, గాత్రమును గల్గి శృంగారగరిమ నలరు
నర్ధనారీశ్వరేశ్వరుఁ డభవుఁ డిందు, మౌళి భక్తాళి ననయంబు మనుచుచుండు.
గీ. అనుచు భీష్ముండు పాండుపుత్త్రునకు గంగ
కథ యెఱింగింప నలరి యాపృథుబలుండు
నిటలలోచనుఁ దలఁపున నిలిపి మ్రొక్కి
యలితరామోదహృదయుఁడై యలరుచుండె. 193
గీ. శాలివాహ నశకవర్ష సంఖ్యవసున, వాంగశశిసంజ్ఞ నలరుధాతాబ్దమునను
దగ రచించినయీకృతి ధరణియందు, సానుధాకరతారార్క మగుచునుండు.
క. వినుఁ డీకృతి మువ్వదియొక, దినములకుం జెప్పినాఁడ దేవునియాన

జనులెన్నఁ గుక్కుటేశ్వర, ఘనకరుణాదృష్టివలనఁ గవివరులారా. 194

క. ఈకథ చదివిన వ్రాసిన, బ్రాకటముగ విన్న జనులపాపము లడఁగున్
జేకురు సకలసుఖంబులు, శ్రీకంఠునికరుణచేత సిద్ధముగాఁగన్. 195

ఆశ్వాసాంతము.

చ. అరిబలదర్పశోషణ మహాహివిభూషణ సత్యభాషణా
సరసకృపానిరీక్షణ విచక్షణరక్షణ పుణ్యలక్షణా
హరిముఖనిర్జరావన విషాగ్నినిషేవణ విశ్వభావనా
సరసిరుహాక్షసాయక లసత్ఫలదాయక లోకనాయకా. 196

తోటకవృత్తము.

శివశంకర శాశ్వత శిష్టరతా, భవభర్గ సమాశ్రితభక్తహితా
దివిషజ్జనసేవిత ధీమహితా, వివిధాగమవందిత విశ్వనుతా. 197

మాలినీవృత్తము.

ప్రముదితమునిజాలా భక్తలోకానుపాలా
శమసమదవిభంగా చారుగంగోత్తమాంగా
ప్రమథగణసనాథా పార్వతీప్రాణనాథా
కుముదహితకలాపా కుక్కుటాధీశరూపా. 108

గద్యము. ఇది శ్రీమత్కుక్కుటేశ్వర కరుణాకటాక్ష నిరీక్షణ సంలబ్ధ సరసకవితా సామ్రాజ్యధురంధర, ఘనయశోబంధుర, కౌండిన్యసగోత్రపవిత్ర, కూచిమంచి గంగనామాత్యపుత్ర, సకలసంస్కృతాంధ్రలక్షణకళాకౌశలాభిరామ తిమ్మకవిసార్వభౌమ ప్రణీతంబైన శివలీలావిలాసంబను శృంగారరస ప్రబంధంబునందు సర్వంబును ద్వితీయాశ్వాసము.

శివలీలావిలాసము సమాప్తము.

చెన్నపురి : 'వావిళ్ల' ప్రెస్సున ముద్రితము — 1921.

ఆంధ్ర గ్రంథములు.

	ప్రతి 1-కి రు.	అ.
ఆంధ్రభారతవిమర్శనము, మల్లాది సూర్యనారాయణశాస్త్రిగారిది ...	0	8
శకుంతలాపరిణయము, కృష్ణకవికృతము ...	0	12
తెనుఁగుసమస్యలు, చక్కనికూర్పు ...	0	2
భాస్కరరామాయణము, చక్కనికూర్పు, అత్యుత్తమప్రతి ...	4	0
కృష్ణరాయవిజయము, కుమార ధూర్జటికృతము ...	0	8
లంకావిజయము (రావణదమ్మీయము), సటీక, పిండిప్రోలు, లక్ష్మణకవికృతము	1	4
నిర్వచనోత్తరరామాయణము, సాధారణప్రతి ...	0	12
ఉత్తరరామాయణము, కంకంటి పాపరాజప్రణీతము, చక్కనికూర్పు,	2	4
రంగనాథరామాయణము, ద్విపద, చక్కని క్రొత్తకూర్పు ...	3	8
గోపీనాథరామాయణము, 2 సంపుటములు, శ్రీమద్రామాయణమునకు సరియైన పద్యము, కవనము మిక్కిలిసొంపు, పీఠిక అతివిపులము ...	5	8
మొల్లరామాయణము, చిన్నసైజున పెద్దక్షరములతో చక్కఁగ ముద్రితము	0	10
అచ్చతెనుగురామాయణము, శుద్ధప్రతి ...	1	4
మార్కండేయపురాణము, మారనకృతము ...	1	12
మనుచరిత్ర, సటీక, వావిళ్ల. రామస్వామిశాస్త్రిగారి వ్యాఖ్యానముతో చిన్నసైజున మేలుకాకితములమీఁద స్ఫుటమైన అక్షరములతో చక్కఁగ ముద్రించియున్నాము ...	2	0
వసుచరిత్రవిమర్శనము, శ్రీచివసీతారామస్వామిశాస్త్రి కృతము. అత్యద్భుతములగు క్రొత్తవిషయము లనేకము లిందుగలవు. ...	1	0
వసుచరిత్ర, సవ్యాఖ్యానము, చక్కనికూర్పు ...	3	8
ఆముక్తమాల్యద, వావిళ్ల. రామస్వామిశాస్త్రిగారి వ్యాఖ్యానముతో మేలుకాగితములమీఁద చక్కఁగ మరల ముద్రించియున్నారము ...	8	8
ప్రభావతీప్రద్యుమ్నము, క్రొత్తకూర్పు ...	0	10
హరిశ్చంద్రనలోపాఖ్యానము, సటీక, పీఠికవిపులము ...	2	8
కళాపూర్ణోదయము, దళసరికాకితములు ...	2	4
రాఘవపాండవీయము, సటీక, చక్కనికూర్పు ...	2	4
శృంగారనైషధము, శ్రీనాథకవిది, క్రొత్తకూర్పు ...	1	0
హంసవిలాసము ...	0	12
కాశీఖండము, చక్కనిక్రొత్తకూర్పు ...	1	8
సారంగధరచరిత్రము, చేమకూర. వేంకటకవికృతము ...	0	8
కవికర్ణరసాయనము, మాంధాతచరిత్ర ...	1	8
నరసభూపాలీయము, అట్టబైండు ...	0	10
విజయవిలాసము, చేమకూర వేంకటకవిది ...	0	8

		ప్రతి 1-కి రూ.	అ.
రంగారాయచరిత్ర, దిట్టకవి, నారాయణకవిప్రణీతము	...	0	8
రామాభ్యుదయము, అయ్యలరాజు, రామభద్రకవికృతము	...	1	4
నిరంకుశోపాఖ్యానము, రుద్రకవికృతము	...	0	6
నీలాసుందరీపరిణయము, కూచిమంచి తిమ్మకవికృతము	...	0	4
శివలీలావిలాసము, కూచిమంచి. తిమ్మకవికృతము	...	0	6
బసవపురాణము, పిడుపర్తి. సోమనాథప్రణీతము	...	2	4
చెన్నబసవపురాణము, పాపకవికృతము	...	1	2
పారిజాతాపహరణము, మేలుప్రతి	...	0	8
హరిశ్చంద్రోపాఖ్యానము, శంకరకవిప్రణీతము	...	0	12
రసికజనమనోభిరామము	...	0	12
రాజశేఖరవిలాసము	...	0	8
సహస్రకంఠరామాయణము	...	0	14
బిల్హణీయము, చక్కనికూర్పు	...	0	8
వైజయంతీవిలాసము ,,	...	0	8
రుక్మిణీపరిణయము ,,	...	0	8
అనిరుద్ధచరిత్ర, కనుపర్తి. అబ్బయామాత్యప్రణీతము	...	0	8
విక్రమార్కచరిత్ర, జక్కనకవిప్రణీతము	...	1	4
తారాశశాంకవిజయము, చక్కనికూర్పు	...	0	12
హంసవింశతి, నారాయణామాత్యప్రణీతము	...	0	14
వేంకటాచలమాహాత్మ్యము, తరిగొండ వెంకమ్మది, చక్కనికూర్పు	...	1	0
రాజయోగసారము, ద్విపద	...	0	4
పంచతంత్రము, నారాయణకవికృతము	...	0	12
సీతారామాంజనేయసంవాదము, సటీక	...	3	8
జైమినిభారతము, అశ్వమేధపర్వము, చక్కనికూర్పు	...	1	0
నృసింహపురాణము, ఎఱ్ఱాప్రెగడ, క్రొత్తకూర్పు	...	0	12
వైశ్యపురాణము	...	1	4
రుక్మాంగదచరిత్ర, ఏకాదశీమాహాత్మ్యము	...	0	10
ఆంధ్రనామసంగ్రహము, ఆంధ్రనామశేషము, సాంబనిఘంటువు, టీకానుక్రమణికాసహితము	...	0	12
అనంతుని ఛందస్సు, ఛందోదర్పణము	...	0	14
వేమనపద్యములు, చక్కనికూర్పు	...	0	6
భాగవతసప్తమస్కంధము, సాధారణప్రతి	...	0	6
సప్తమస్కంధము, సటీక, చిన్నసైజు	...	1	4

వావిళ్ల. రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్,
292, ఎస్ప్లనేడ్, చెన్నపురి. ఈ.

		ప్రతి 1-కి రూ.	అ.
బాలగంగాధరతిలకు గారిచరిత్రము, ప్రతిమతో	...	0	4
శ్రీగోపాలకృష్ణగోఖ్లేజీవితము ,,	...	0	2
శ్రీమహాదేవగోవిందరానడేజీవితము ,,	...	0	2
మైరావణచరిత్ర, చక్కనికూర్పు	...	0	2
ఈసపునీతికథలు, క్రొత్తకూర్పు 1-వ భాగము	...	0	6
డిటో 2-వ భాగము	...	0	8
కనకాభిషేకము, శ్రీనాథచరిత్రమున కనుకథ	...	0	2
శివాజీచరిత్ర	...	0	8
శ్రీరామానుజాచార్యచరిత్ర	...	0	2
స్వామిరామతీర్థజీవితము	...	0	2
శాలివాహనచరిత్ర	...	0	8
శ్రీబుద్ధచరిత్రము	...	0	4
అరేబియను నైట్సుకథలు	...	1	4
నెపోలియను చరిత్రము	...	0	4
అస్తమయము, నవల	...	1	8
సోదరినివేదితజీవితము	...	0	3
రేచుక్కపగటిచుక్కకథలు	...	0	3
మర్యాదరామన్నకథలు	...	0	2
లార్డుక్లైవు జీవితము	...	0	8
శ్రీగురుజాడ, శ్రీరామమూర్తిగారి ఆంధ్రకవిజీవితములు	...	8	0
మనోహరి, నవల, టి. యస్. రామశాస్త్రిగారిది	...	0	14
లాలాభాయి ,,	...	0	8
రాజర్షి, రవీంద్రనాథఠాకూరిగారిబంగాలీ నవలకు తెనుగు	...	0	14
షేక్స్పియర్ నాటకకథలు	...	1	8
పర్షియావినోదకథలు	...	0	12
తారాభాయి, చక్కనినవల	...	0	12
ఆనందమఠ, నవల,	...	0	12
దుర్గేశనందిని, నవల	...	0	8
ఐవన్హో, నవల, క్రొత్తకూర్పు	...	0	8
మదాలస ,,	...	0	10
సుజనరంజని ,,	...	0	8
రోషనార, చరిత్రవిషయకమగు నవల	...	0	12
ఉన్మాదిని ,,	...	0	4
రాధారాణి ,,	...	0	4
లీల ,,	...	0	4
టిప్పుసుల్తాన్	...	1	4

	ప్రతి 1-కి రూ.	అ.
శ్రీశంకరాచార్యచరిత్ర ...	0	3
శ్రీవేమనయోగిజీవితము ...	0	2
దాదాభాయినౌరోజీచరిత్ర ...	0	2
శ్రీకరంచంద్ గాంధిజీవితము ...	0	4
శ్రీ[illegible]గారిజీవితము ...	0	2
వివేకానందస్వామిజీవితము ...	0	2
శ్రీకృష్ణదేవరాయచరిత్ర ...	0	3
భోజునికథలు ...	0	5
విక్రమార్కునికథలు ...	0	5
కైలాసకథలు ...	0	5
పరమానందశిష్యులకథలు ...	0	3
దయ్యాలకథలు ...	0	4
తాతాచార్యులకథలు ...	0	6
నలుగురుమంత్రులకథలు ...	0	4
అయిదుగురుదొంగలకథ ...	0	6
ఆంధ్రద్రావిడబాలశిక్ష, అరవ మభ్యసింపదలచు ఆంధ్రులకు మిక్కిలి యుపయోగము ...	0	3
బాలవ్యాకరణము, చిన్నయసూరిగారిది ...	0	12
వాసుదేవమననము, వచనము, మంచిఅచ్చు ...	0	10
ఆంధ్రకన్నడబాలశిక్ష ...	0	3
హిందీ ఇంగ్లీషుబాలశిక్ష ...	0	4
హిందీ తెలుగుబాలబోధ ...	0	3
వెంకయ్యవ్యాకరణము ...	0	4
అద్వైతసంగ్రహము ...	0	3
ఆంధ్రశబ్దచింతామణి, సటీక ...	0	8
ప్రౌఢవ్యాకరణము ...	0	12
క్షేత్రయపదములు ...	0	14
శబ్దార్థచంద్రిక, శ్రీమహాకాళి సుబ్బారాయకృత ఆంధ్రనిఘంటువు...	3	12
నీలగిరిపాటలు, శ్రీగురజాడ అప్పారాయకృతము ...	0	6
రామదాసుచరిత్ర, చక్కనికూర్పు, మంచికాగితములు, ఇందు శ్రీరామదాసుగారి ప్రతిమకూడ కలదు ...	0	12
అధ్యాత్మరామాయణకీర్తనలు ...	0	10

వావిళ్ల. రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్,
292, ఎస్ప్లనేడ్, చెన్నపురి. ఈ.